AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's to reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 160 | శుక్రవారం 2, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్
- దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా
- వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం
- పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం
- 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ధి
- పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు
- జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ
- ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన
- యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం
- లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

వివరాలు 2లో..

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది.



## ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణస్వీకారం

- ప్రమాణం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- హాజరైన శ్రీధర్ బాబు తదితర బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కేసీఆర్ చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. గత ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేశారు. అయితే కామారెడ్డిలో ఓడిపోయిన కేసీఆర్... గజ్వేల్‌లో విజయం సాధించారు. అయితే తుంటి ఎముక శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం ఆలస్యమైంది. ఈ రోజు గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. మధ్యాహ్నం 12 తర్వాత అసెంబ్లీకి చేరుకున్న కేసీఆర్.. ముందుగా అసెంబ్లీలోని ఎల్ఓపీ కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆపై స్పీకర్ ఛాంబర్‌కు చేరుకుని ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు.



## ఇంద్రవెల్లి వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

- నేడు ఆదిలాబాద్ జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క

వివరాలు 2లో..

# మరో రెండు గ్యారంటీలు అమలు చేద్దాం

- ఈ బడ్జెట్లోనే వాటికి నిధుల కేటాయింపు
- అర్హులందరికీ లబ్ధి చేకూరేలా పథకాల అమలు
- ఒక్క అర్హుడికి నష్టం జరగకుండా చూడాలి
- ప్రజాపాలన దరఖాస్తుల సమీక్షలో రేవంత్ రెడ్డి

6లో



## ప్రభుత్వ సలహాదారుగా హర్కర వేణుగోపాల్ రావు

ప్రముఖుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరణ




హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా హార్కర వేణు గోపాలరావు నేడు పదవీ బాధ్యతలను స్వీకరించారు. బి.అర్.అంబేద్కర్ సచివాలయంలో తన కార్యాలయంలో వేదపండితులు నిర్వహించిన పూజల అనంతరం పదవీ భాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా పదవీ భాధ్యతలు స్వీకరించిన హర్కర వేణుగోపాల్ రావును రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ ఛైర్మన్ కృష్ణ మోహన్ రావు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీలు వీ హనుమంత రావు, సుబ్బరామిరెడ్డి, మధు యాష్కీ, దీపా దాస్ తదితర ప్రజాప్రతినిధులు పూల గుచ్చాలతో అభినందించారు.

## టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

వార్త 2లో

## మాజీ సర్పంచులకు కేటీఆర్ సందేశం..!



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న గ్రామ సర్పంచులకి పదవి కాలం ముగిసింది ఈరోజు నుండి అన్ని గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన విధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే సర్పంచులు మాత్రం ఎన్నికల షెడ్యూలు వచ్చేవరకు తమనే పదవిలో ఉంచాలని కోరుతున్నారు. లేకపోతే పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేసిన తర్వాత స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగించాలని వాళ్ళు పట్టుబడుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం కొనసాగింపు ఉండదని అంది. మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సందేశం పంపించారు సర్పంచ్ పదవి కి మాత్రమే విరమణ ప్రజాసేవకే కా దని చెప్పారు ఐదేళ్ల కాలం పా టు తెలంగాణ ప్రజానీకానికి సేవచేసిన సర్పంచుల పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి అమోఘం

వార్త 8లో

## సోరెన్‌కు ఒక్కరోజు జ్యుడీషియల్ కస్టడీ

న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :



జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు రాంచీ ప్రత్యేక కోర్టు గురువారం జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మనీలాండరింగ్ ఆరోపణలపై బుధవారం అర్ధరాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పదిరోజుల పాటు కస్టడీ విధించాల్సిందిగా ఈడి కోరగా.. కేవలం ఒక్కరోజు కస్టడీ విధిస్తున్నట్లు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. తన అరెస్ట్‌పై హేమంత్ సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సం గతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై రేపు విచారణ జరగనుంది.

### గవర్నర్‌తో సమావేశం కానున్న చంపై సోరెన్

హేమంత్ సోరెన్ అరెస్టుతో గత 18 గంటలుగా రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వ ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సీఎం అభ్యర్థి చంపై సోరెన్ గవర్నర్ సిపి. రాధాకృష్ణన్‌ను కోరారు. నేటి సాయంత్రం 5.30గంటలకు గవర్నర్‌తో సమావేశం కానున్నట్లు సమాచారం. హేమంత్ సోరెన్ రాజీనామాతో బుధవారం రాత్రి జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.



## కేంద్ర బడ్జెట్ నిరాశ పర్చింది

6 లో..

# ఇంద్రవెల్లి వేదికగా కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

నేడు ఆదిలాబాద్ జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క

**ఆదిలాబాద్,అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నుంచి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఇందుకోసం జిల్లాలో పర్యటించనున్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా జిల్లాలో పర్యటించనున్నారు. ముందుగా కేస్లాపూర్‌లో నాగోబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. తర్వాత ఇంద్రవెల్లిలో అమరవీరుల స్మృతి వనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఇంద్రవెల్లిలో భారీ బహిరంగలో పాల్గొని ప్రసంగిస్తారు. ఇక్కడి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని సీఎం రేవంత్ రెడ్డి పూరించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరు కానున్నారు. ఇంద్రవెల్లి దళిత గిరిజన దండోరా సభ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలికిందని.. అందుకే సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మొదటి సభ కూడా మళ్ళీ అక్కడే నిర్వహిస్తున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇంద్రవెల్లి అమర వీరుల స్మృతి వననానికి సీఎం భూమి పూజ చేస్తారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఇక్కడి అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. లక్ష మందితో ఇంద్రవెల్లి సభ జరుగుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కాగా.. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పలు కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. ఇంద్రవెల్లి నుంచే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అప్పట్లో రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాక 2021 ఆగస్టు 9న ఇంద్రవెల్లిలో దళిత గిరిజన దండోరా సభను నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే సెంటిమెంట్‌తో లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. ఇంద్రవెల్లి బహిరంగ సభను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. మరోవైపు ఇంద్రవెల్లి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

# టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



టాలీవుడ్ లో కొన్నాళ్ల కిందట రేగిన డ్రగ్స్ కలకలం తాలూకు ప్రకంపనలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉన్నాయి. అయితే, నేడు టాలీవుడ్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అంశానికి సంబంధించి నమోదు చేసిన ఎనిమిది కేసుల్లో 6 కేసులను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. అప్పట్లో టాలీవుడ్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. నెలల తరబడి టాలీవుడ్ ప్రముఖులను విచారించారు. ఈ కేసులో మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టి, నటి రకుల్ ప్రీత్ సింగ్ కు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ కేసులో పూరీ జగన్నాథ్, తరుణ్, చార్మీ తదితరులు సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. పలువురు నటుల నుంచి గోర్లు, తల వెంట్రుకలు కూడా సేకరించిన తెలంగాణ ఎక్సైజ్ శాఖ వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపింది. ఈ నేపథ్యంలో, ఫోరెన్సిక్ నివేదిక, సాక్ష్యాలను పరిశీలించిన నాంపల్లి కోర్టు%ూ% ఆరు కేసుల్లో సరైన ఆధారాలు, సాక్ష్యాలు లేవంటూ కేసులు కొట్టివేసింది. డ్రగ్స్ కేసు విచారణలో సరైన విధానం పాటించలేదని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# బాలానగర్ సి.ఐ. నవీన్ కుమార్ కలిసిన.ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలనగర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నవీన్ కుమార్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏ. బ్లాక్ ఉపాధ్యక్షులు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్,మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,ఎస్సీ కన్వీనర్ జిల్లా శివ,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లేపల్లి మైసమ్మను దర్శించుకున్న బుసిరెడ్డి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్టంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నిక సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు ఇలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలని భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్లేపల్లి మైసమ్మను కోరుకున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు బుసిరెడ్డి వెంకట్ రెడ్డి, పొలగోని వెంకటేష్ గౌడ్ లు తెలిపారు .గురువారం దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామ సమీపంలోని మైసమ్మ దేవాలయన్ని సందర్శించి ప్రత్యేకపూజలునిర్వహించా రు.ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లా వెంకటయ్య, నాయకులు చలబట్ల వెంకట్ రెడ్డి సైదులు బొంత పుల్లయ్య వనం లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా

వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం

పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ధి

పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు

జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ

ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన

యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం

లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**



వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కర ణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు.పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు. పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు.2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు. కరోనా సంక్షోభాన్ని దేశం అధిగమించిందని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చామన్నారు. చిన్న బడ్జెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారని అన్నారు.పదేళ్లలో ఇళ్ల నిర్మాణానికి ఎంతో కృషిచేశామని చెప్పారు నిర్మలా సీతారామన్. పదేళ్లలో దేశ ఆర్థికస్థితి ఉన్నతస్థాయికి చేరుకుందన్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి ఆలోచనా విధానం గ్రామ స్థాయికి చేరి సక్సెస్ అయ్యిందన్నారు. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పారు. గతంలో సామాజిక న్యాయం అనేది రాజకీయ నినాదదంగా ఉండేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనేది పనితీరుగా మారిందన్నారు. పేద మహిళ, యువత, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొచ్చారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పేదరికం నుంచి పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి కల్పించామన్నారు. జన్‌ధన్ అకౌంట్ల ద్వారా రూ. 34 లక్షల కోట్లు అందించామన్నారు.అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్ల మందికి ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. 2014లో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. సంస్కరణల పథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విజన్ గురించి వివరించారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోందని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదుర య్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్నారు ఆర్థిక మంత్రి. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయడం లో మోదీ ప్రభుత్వం విజయవంతమైందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించింది. పేదలు, మహిళలు, యువత, రైతుల సాధికారతపై మోదీ సర్కార్ దృష్టి పెడుతోందన్నారు. 4 కోట్ల మంది రైతులకు ఫసల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. 78 లక్షల మంది విక్రేతలకు పీఎం స్వానిధి పథకం కింద సహాయం అందించడం జరిగిందన్నారు. జన్ ధన్ ద్వారా నేరుగా రూ.34 లక్షల కోట్ల నగదు బదిలీ అయిందన్నారు నిర్మలా సీతారామన్. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 11.8 కోట్ల మంది రైతులకు ప్రభుత్వ సహాయం అందించామని, కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అన్నదాత ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన ప్రయోజనం 4 కోట్ల మంది రైతులకు అందించడం జరుగుతుంది. 300 యూనివర్శిటీలు స్థాపించి మూడో వంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు చూస్తున్నారని నిర్మలా సీతారామన్ అన్నారు. మోదీ సర్కార్ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతున్నాం. ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, గ్యాస్, ఆర్థిక సేవలు, బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆహార ధాన్యాల సమస్యలను పరిష్కరించామని, 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రాథమిక అవసరాలు నెరవేరాయి. దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆదాయం పెరిగింది. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది, ప్రజలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయండి... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పూర్తి చేయాలని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు.అల్లాపూర్ డివిజన్లోని సర్దార్ నగర్ లో గత కొన్ని రోజులుగా పెండింగ్లో ఉన్న రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ సబ్దర్ నగర్ లోని ఈ బ్లాక్ లో రోడ్డుకు దిగువ బాగాన ఉన్న మజీద్ వైపు లోతట్టు ఉండడం వలన రాబోయే వర్షాకాలంలో రోడ్డు వేసినట్లయితే మజీద్ వైపు ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉంటుందని స్థానికులు సమస్యను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి రోడ్డుకు సమానంగా దిగువ భాగాన ఉన్న లోతట్టు ప్రాంతాన్ని సమానంగా చేయాలని ఎట్టి పరిస్థితిలోనూ వర్షపు నీరు డ్రైనేజ్ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా వెళ్లిపోవాలని ఆ విధంగా చర్యలు తీసుకుని రోడ్డు పనులను ముమ్మరం చేయాలని అధికారులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. అదేవిధంగా సర్దార్ నగర్ ఈ బ్లాక్ లో మంచినీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేసి కనెక్షన్లు మాత్రం ఇవ్వలేదని మహిళలు చెప్పారు. వెంటనే వాటర్ వర్క్స్ తో అధికారులతో మాట్లాడి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, వీరారెడ్డి, హమీద్, రియాజ్, బాబా, సలీం, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం.బాలానగర్ కాంగ్రెస్ నాయకులు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ అన్న సూచనతో ఇటీవల నిర్వహించిన బాలానగర్ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు,కాలనీలో తమ దృష్టికి వచ్చిన సమస్యలపై రాత పూర్వకంగా ఇవాళ ఇంచార్జ్ బండి రమేష్ కు బాలానగర్ పార్టీ ఆఫీసులో అందజేయడం జరిగింది. దీనిపై బండి రమేష్ స్పందిస్తూ, సమస్యలపై వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సంబంధిత మంత్రుల సహాయంతో సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ జనరల్ సెక్రటరీ పుష్పారెడ్డి, ఏ.బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి,తిరుపతయ్య,పుట్టపక రాము,రాము తదితరులు పాల్గొన్నారు.



# జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం కార్యవర్గం నియామకం




**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

జగద్గిరిగుట్ట సగర (ఉప్పర) యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షులుగా మోదల మురళి సాగర్, ప్రధాన కార్యదర్శిగా చిలుక చంద్రశేఖర్ సాగర్, కోశాధికారిగా బీసం సంపత్ సాగర్, గౌరవ సలహాదారులుగా అస్కానీ శ్రీనివాస్ సాగర్ (రాచాల)కే శేఖర్ సాగర్, ఆర్ చంద్రమోహన్ సాగర్, గిన్నె ప్రవీణ్ సాగర్ లు ఎన్నికైనారు.

## ఈ నెల 3న మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం...చైర్మన్ మహమూద్‌అలీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం రామచంద్ర గూడెంలోని మీనా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఈ నెల 3న నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఎండి మహమూద్‌అలీ, డైరెక్టర్ షహలా బతుల్ తెలిపారు. వైద్య శిబిరంలో నిపుణులైన డాక్టర్లచే అన్ని రకాల వ్యాధులను అదునాతన పరికరాల్లో పరీక్షలు జరుపుతారన్నారు. ఎంఎన్జే క్యాన్సర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, ఈఎన్టి స్క్రీనింగ్, గైనకాలజిస్ట్ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్, దంత పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శిబిరం ప్రారంభానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ ఆర్డీవో బి.చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ లు హాజరు కానున్నట్లు వారు తెలిపారు. పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బారి వాహనాలతో ట్రాఫిక్ ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలి.. కార్పొరేటర్ సురేష్ జోషి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ దేశాయిపేట పరిధి సికేఎం కళాశాల నుండి ఏణుమాముల వ్యవసాయ మార్కెట్ కు వెళ్ళు దారిలో బాబు జగ్జీవన్ రామ్ జంక్షన్ వద్ద తరచు ప్రమాదాలు జరుగుతుండడంతో స్థానిక కార్పొరేటర్ సురేష్ జోషి ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న తో కలిసి భారీ వాహనాలు ఒక దిక్కుగా వెళ్లేలా పక్కకు బ్యారికెడ్లు ఏర్పాటు చేసి సూచిక గుర్తులను అంటించారు. ఈ మార్గంలో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్దదైన వ్యవసాయ మార్కెట్ ఉండడం వల్ల భారీ అతి భారీ వాహనాలు వస్తుండడంతో ద్విచక్ర వాహనాలకు పాదాచారులకు అనేక సమస్యలు ఎదురవుతున్న దృశ్య ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ పోలీస్ స్థానిక యువత సహకారంతో కార్పొరేటర్ తగు చర్యలు



తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ తో పాటు స్థానికులు ఉదయ్,రమేష్,శ్రీదర్,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్ పర్సన్ మంజులరాజనర్సు కి అవిశ్వాసం భయం పట్టుకుంది

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్.



**సిద్ధిపేట అక్షిత ప్రతినిధి.**

మున్సిపల్ చైర్ పర్సన్ మంజులరాజనర్సు కి అవిశ్వాసం భయం పట్టుకుందనీ సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్యక్రమంలో రెండు గ్రూపులుగా కౌన్సిలర్లు విడిపోయారని అన్నారు. రెండుగా విడిపోవడంతో ఒక గ్రూపు కాంగ్రెస్ పార్టీతో టచ్ లో ఉందని త్వరలోనే వారితో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టేలా కార్యచరణ చేస్తున్నట్లు అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల భర్త రాజనర్సు పెత్తనం చెలాయిస్తూ అతని చైర్మన్ లాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. సిద్ధిపేట పట్టణంలో 43 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో అతనికి అనుకూలంగా ఉన్న వారికే నిధులు కేటాయిస్తూ వార్డుల అభివృద్ధికి సహకరీస్తున్నారని అన్నారు. రెండు పడక గదులలో నిర్మాణం చేపట్టిన వారే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ మున్సిపల్ నిధుల నుండి మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులు ఎవరి జాగీరని కేటాయిస్తారని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో ఓ వ్యక్తికి చెందిన స్థలం పోయిందని అబద్ధాలు వల్లిస్తూ మరోచోట అతనికి స్థలం కట్టబెట్టేలా చూడడం దారుణంగా ఉందని అన్నారు. ఈ విషయమై ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లి మున్సిపల్ నిధులను నిర్లక్ష్యంగా వాడితే చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్ నజ్జు నవాజ్ మహేష్ అనిల్ రాజు పాల్గొన్నారు.

# మేడారం వచ్చే భక్తులకు ఏటూరు నాగారం అభయారణ్యం అటవీశాఖ రుసుము నుంచి మినహాయింపు : మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

త్వరలో జరగనున్న మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా జాతర ముగిసే వరకు అక్కడ అటవీశాఖ వసూలు చేస్తున్న పర్యావరణ రుసుమును నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సూచన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 29 దాకా పర్యావరణ రుసుము (ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ ఫీజు) వసూలు నిలిపివేస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జాతరకు వచ్చే వాహనాలు, రద్దీ నియంత్రణ కూడా కొంత మేరకు సులువు అయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం ములుగు జిల్లా అటవీ అధికారి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఏటూరు నాగారం అభయారణ్యం పరిధిలో పస్రా, తాడ్వాయి, ఏటూరు నాగారంల నుంచి వచ్చే వాహనాల నుంచి నామమాత్రపు పర్యావరణ రుసుమును ఇప్పటిదాకా అటవీ శాఖ వసూలు చేస్తోంది. ఇలా వచ్చే ఆదాయంలో అటవీ ప్రాంతాల రక్షణకు, ప్లాస్లిక్ ను తొలగించేందుకు, వన్యప్రాణుల రక్షణకు అటవీ శాఖ వినియోగిస్తోంది. అయితే వివిధ వర్గాల నుంచి విజ్ఞప్తి మేరకు జాతర ముగిసే దాకా ఈ ఫీజు వసూలు నిలిపివేస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాన్ని వీలైనంత పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అటవీశాఖ కోరింది.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని జయప్రదం చేయండి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు కార్మిక లేబర్ కోడ్స్ కార్పొరేటు శక్తులకు యాజమాన్లకు అనుకూలంగా గా తెచ్చింది ఈ కోడ్స్ అమలు అయితే కార్మిక హక్కులు హరించిపోతాయని సంఘం పెట్టుకునే హక్కు కూడా ఉండదని. సమ్మె చేసే హక్కు కూడా ఉండదని అన్నారు 8 గంటల పని దినం మార్చి 12 గంటల పని దినాన్న ఖరారు చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని కొన్ని సంవత్సరాల దీర్ఘకాలిక పోరాటాలు చేసిన కార్మిక సంఘాలను తులిచి పెట్టాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన లేబర్ కోడ్లను సాధించాలని దేశవ్యాప్తంగా జరిగే సారిత్రిక సమ్మెను జయప్రదం వరంగల్ మున్సిపల్ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ చట్టబద్ధమైన హక్కులు కార్మికులకు లేవన్నారు. తక్కువ జీతంకి పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అని ఇప్పటికైనా కార్మి కులు ఆలోచించి ఫిబ్రవరి 16 జరుగు



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాం. మహానగర పాలక సంస్థలో పనిచేయుచున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కాకుండా పర్మినెంట్ చేయాలి. లేదా కనీస వేతనం 21000, 26000 చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పుల్ల రమేష్,ముక్కెర రామస్వామి,సింగారపు బాబు,దయాకర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పాశం రవి యాదవ్, ఏకు సుధాకర్, కుమ్మరి గౌతం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

## -ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిన్న సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో సత్తుపల్లి లోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్నటువంటి పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.ఈ మధ్యకాలంలో హైదరాబాదు మీటింగ్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చి మీటింగ్లో మళ్లీ కమిటీ వేస్తానని చెప్పి కాలయాపన చేస్తున్న బిజెపి ప్రభుత్వం ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశ పెట్టకపోతే రాబోయే రోజుల్లో బిజెపి నాయకులను గ్రామాలలో తిరగనివ్వమన్నారు.కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మార్పీఎస్ తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాం.రాబోయే అసెంబ్లీ చర్చల్లో ఎస్సీ వర్గీకరణ ల్లు ప్రవేశపెట్టాలని తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు గ్యారంటీలు నిజంగా లేని నిరుపేదలకు ముందు అందాలని డిమాండ్ చేశారు.దళిత బంధు తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు హెచ్ వెంకటేశ్వర్లు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి హెచ్ హరీష్ జిల్లా నాయకులు సిహెచ్ దిలీప్ వేంసూరు మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు కొత్తపల్లి కుటుంబరావు పరిగడుపు రాంబాబు దొడ్డ లక్ష్మణ్ బాబు అరుణ్ కుమార్ మహిళా మండలి నాయకురాలు మారెపోగు స్వరూప రాణి పొట్ట పింజర ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# రాయల నాగేశ్వరరావు నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అల్పాహారం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు నివాసంలో నిన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఆత్మీయంగా ఏర్పాటు చేసిన అల్పాహారం కు హాజరై స్వీకరించారు.పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం ఆహర్నిషలు కృషి చేసిన రాయల నాగేశ్వరరావు ను మంత్రి పొంగులేటి అభినందించారు.అనంతరం మంత్రిని రాయల శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీమంత గ్రానైట్స్ తుల్లూరి కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు మహ్మద్ జావెద్ మైనార్టీ నాయకులు ఇమాం బాయ్ పాలేరు నియోజకవర్గం నాయకులు బచ్చలకూరి నాగరాజు యడవల్లి నాగరాజు జెర్రిపోతుల అంజనీ తదితురులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన బుర్ర నరసయ్య గౌడ్ మరియు జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

గురువారం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి కి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభ కార్యక్రమానికి భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బుర్ర నర్సయ్య గౌడ్ లి మరియు బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ లిమొద్దు లచ్చి రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లివనపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గౌరవ గవర్నర్ గురువారం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి కి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సన్మాన సభ కార్యక్రమానికి భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బుర్ర నర్సయ్య గౌడ్ మరియు బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ లిమొద్దు లచ్చి రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం జరిగింది అనంతరం కార్పొరేటర్ గౌరవ గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,



జిల్లా బీజేవైఎం కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నాయకులు రుత్విక్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా బీజేవైఎం కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నాయకులు రుత్విక్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

## పారాసీతయ్య ఆఫీసును విసిట్ చేసిన తీన్మార్ మల్లన్న







**కోదాడ అక్షిత ప్రతినిధి**

2020 నవంబర్ 1 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందిన ప్రతి పట్టభద్రుడు ఈనెల 6 వరకు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తీన్మార్ మల్లన్న సూచించారు ఈరోజు మాజీ సర్పంచ్ పారా సీతయ్య ఆఫీస్ కి ఎమ్మెల్సీ లో భాగంగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ వరంగల్ ఖమ్మం మూడు ఉమ్మడి జిల్లాలలోనే పట్టబద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వారు తెలిపారు మిర్యాలగూడెం కోదాడ నుండి సూర్యాపేట వెళ్తున్నట్టు వారు తెలిపారు పారా సీతయ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును ప్రతి ఎన్నికకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆన్ లైన్ ద్వారా కానీ ఆఫ్ లైన్ ద్వారా కానీ దరఖాస్తుకు



అవకాశం ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ తోట శ్రీను పాలూరి సత్యనారాయణ సైదా నాయక్ ఎడవెల్లి బాల్రెడ్డి కొవ్వూరి వెంకట్రావు చింతలపాటి శేఖర్ అడ్వకేట్ మేకల వెంకట్రావు మైనార్టీ సెల్ నాయకులు యాకూబ్ బీసీ నాయకులు చలగంటి రామారావు ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు శ్రీనివాస్ టౌన్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బీమ్ శెట్టి వెంకటేశ్వర్లు ఆళ్ల భాగ్యరాజ్ బండ్ల దాస్ లెక్చరర్ సైదులు సీతన్న మిత్రమండలి తదితరులు పాల్గొన్నారు.

# గాలి పటాల సరదా ప్రాణాలు కోల్పోయే దాకా వస్తుంది

## తస్మాత్ జాగ్రత్త చైనా మాంజ నిషేధించాలి అమ్మకం దారుల పై చర్యలు తీసుకోవాలి

**వరంగల్,అక్షిత బ్యూరో :**

గాలి పటాల సరదా ప్రాణాలు కోల్పోయే దాకా తెచ్చుకో వద్దు రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు ముఖ్యంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా వెళ్లగలరు.ఎందుకంటే కొంతమంది పిల్లలు పెద్దవాళ్లు కూడా సరదాగా గాలిపటం ఎగురవేస్తూ తెగిన గాలిపటాలకు వినియోగించే మాంజా దారంను చైనా మాంజాదారం కృత్రిమ దారం ప్లాస్టిక్ తో కూడి గట్టిగా తెగకుండ దృఢంగా ఉండడం వలన ప్రాణాలు తీసుకుంది.ఇలాంటి తెగిన దారాలను గాలిలోనే వదిలేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వాలు కూడా ఈ గాలి పటాల ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.కానీ చైనా మాంజ నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు.ఆకతాయి చేష్టల వళ్ళ నిండు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది.ఆ మాంజా దారాలు తెగి రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాల తీగలపైనా భవంతుల పైనా చెట్లపైనా చుట్టుకొని గాలికి మద్యలో వేలాడుతున్నాయి. గతం లో అనేక సంఘటనలు జరిగి జవాన్ సైతం ప్రాణాలు కొలోయాడు అనేక మంది గాయ పడ్డారు.ప్రాణాలు కోల్పోయారు.ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తు లో జరగకుండా స్కూళ్ళలో కూడా అవాగాహన కల్పించి ఇలాంటి సంఘటనలు జరగవద్దనీ అందరు రోడ్డు పైనా ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తగా వెల్లగలరని అక్షిత జాతీయ తెలుగు దిన పత్రిక విజ్ఞప్తి చేస్తుంది.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# కాలయాపన కమిటీలు, కోట్లాది రైతుల సంగతేమిటి మోడీజీ !



రైతులు ముందుకు తెచ్చిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత అంశంతో సహా కనీస మద్దతు ధరలు, సేంద్రీయ సాగు గురించి సిఫార్సులు చేసేందుకు 2022 జులై 18న కేంద్ర ప్రభుత్వం 26 మందితో ఒక కమిటీని వేసింది. కమిటీలో అత్యధికులు తాన తందాన వారే ఉన్నందున దానిలో చేరేందుకు%ా% రైతుల ఆందోళనకు నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా తిరస్కరించింది. ఆ కమిటీలో వివిధ అంశాల మీద సిఫార్సులు చేసేందుకు మరో ఐదు ఉపకమిటీలు ఏర్పాటు చేశారు. ఇక్కడే అసలు కథ ప్రారంభం. చిత్రం ఏమిటంటే ఈ కమిటీ నివేదికకు నిర్దిష్ట కాలపరిమితి విధించలేదు. ఇంతవరకు అదేమి చేసిందో మనకు తెలియదు. గతేడాది జూన్‌లో ఉప కమిటీలు నివేదికలు సమర్పిస్తాయని చెప్పారు. తరువాత ఎలాంటి సమాచారమూ లేదు. సాగు చట్టాలను వేగంగా తెచ్చిన ప్రభుత్వం దీని నివేదిక పట్ల ఎందుకు అంత శ్రద్ధ చూపటం లేదు ?ఎట్టకేలకు అయోధ్య రామాలయ ప్రాణ ప్రతిష్ట జరిగింది. జనవరి 22న ఆ కార్యక్రమ కోసం ప్రధాని నరేంద్ర మోడీ దేశం నలుమూలలా ఎంతలా తిరిగిందీ, ఎన్ని పొర్లుదండాలు పెట్టిందీ, ఎక్కడ ఎన్ని మొక్కులు మొక్కిందీ చూశాము. భక్తి శివుడి మీద చిత్తం చెప్పుల మీద అన్నట్లుగా లోక్‌సభ ఎన్నికలు కనిపిస్తున్నందున ఈ తాపత్రయాన్ని అర్ధం చేసుకోవటం కష్టం కాదు. పోయిన దేశ ప్రతిష్టను, దానితో పాటు విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చే పేరుతో అధికారానికి వచ్చిన కొత్తలో విదేశాలు తిరిగిన తీరు, చేసిన హడావుడి చూశాము. సరే ఎవరెన్ని విమర్శలు చేసినా ఖాతరు చేయని చరిత్రకెక్కిన పాలకుల సరసన చేరిన నరేంద్ర మోడీ రామాలయ ప్రారంభాన్ని ప్రభుత్వ-సంఘపరివార్ కార్యక్రమంగా మార్చివేశారు. మతానికి ప్రభుత్వానికి ఉన్న గీతను చెరిపివేశారనే విమర్శలను ఎదుర్కొన్నారు. ఎన్ని దేశాలు తిరిగినా, మన దేశ ప్రతిష్టను పెంచినట్లు ప్రచారం చేసుకున్నా చెప్పినంతగా పెట్టుబడులు రాలేదు. పలుకుబడి పెరుగుదలకు రుజువూ లేదు. మేడిన్, మేకిన్ ఇండియా, ఆత్మనిర్భరత సాకారం కాలేదు. ఇప్పుడు రామాలయం కోసం తిరిగినదానికి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు వస్తాయా? ఏం జరిగిందీ, ఎందుకు జరిగిందీ దేశమంతా చూసింది. ఏం జరగనుందో చూద్దాం!

రామాలయం మీద చూపిన శ్రద్ధ ప్రజల సమస్యల మీద నరేంద్ర మోడీ చూపారా? తమది పని చేసే ప్రభుత్వమని మోడీ, బిజెపి కూడా చెప్పుకుంటుంది. పదేళ్లలో అలాంటిదేమీ కనిపించలేదు. అచ్చే దిన్‌లో 'ఆకలో రామచంద్రా%ా%' అన్న పరిస్థితిని అంగీకరిస్తూ సబ్సిడీతో కూడా జనాలు కొనుక్కోలేని స్థితిలో (లేకుంటే ఉచితంగా ఇవ్వాల్సిన పనేముంది) ఉన్నారన్న వాస్తవాన్ని గ్రహించి ఉచిత ఆహార ధాన్యాల అందచేత పథకాన్ని పొడిగించారు. కొన్ని అంశాల్లో మోడీ సర్కార్ ఎక్కడ లేని వేగాన్ని కనబరిచిన మాట వాస్తవం. బహుశా కనపడని శక్తి ఏదో నెడుతూ ఉండాలి. ఉదాహరణకు మూడు సాగు చట్టాలనే తీసుకుందాం. 2020 సెప్టెంబరులో 17న లోక్‌సభ, 20వ తేదీన రాజ్యసభ ఆమోదం, 27న రాష్ట్రపతి అంగీకారం, పది రోజుల్లో అంతా జరిగింది. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ రాష్ట్రాలను సంప్రదించలేదు. ఎంత వేగంగా చట్టాలను రుద్దారో ప్రతిఘటన కూడా అంతే తీవ్రంగా ఎదురైంది. రాష్ట్రపతి ఆమోదం పొందక ముందే సెప్టెంబరు 25న భారత బంద్‌కు పిలుపు ఇచ్చారు. వివిధ ప్రాంతాల్లో ఆందోళనలు జరిగాయి. రైతులను రాజధానిలో ప్రవేశించకుండా అడ్డుకోవటంతో నవంబరు 26 నుంచి రైతులు ఢిల్లీ శివార్లలో తిష్టవేశారు. చట్టాల అమలు మీద 2021 జనవరి 12 సుప్రీం కోర్టు స్టే విధించి, రైతుల చెబుతున్నదానిని వినాలంటూ ఒక కమిటీని వేసింది. అయినా రైతులు తగ్గలేదు. చివరకు నరేంద్ర మోడీ దిగివచ్చి క్షమాపణలు చెప్పి మూడు చట్టాలను వెనక్కు తీసుకుంటున్నట్లు నవంబరులో ప్రకటించారు. డిసెంబరు ఒకటిన పార్లమెంటులో రద్దు బిల్లుతో ఉపసంహరించుకున్నారు.రైతులు ముందుకు తెచ్చిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత అంశంతో సహా కనీస మద్దతు ధరలు, సేంద్రీయ సాగు గురించి సిఫార్సులు చేసేందుకు 2022 జులై 18న కేంద్ర ప్రభుత్వం 26 మందితో ఒక కమిటీని వేసింది. కమిటీలో అత్యధికులు తాన తందాన వారే ఉన్నందున దానిలో చేరేందుకు%ా%రైతుల ఆందోళనకు నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా తిరస్కరించింది. ఆ కమిటీలో వివిధ అంశాల మీద సిఫార్సులు చేసేందుకు మరో ఐదు ఉపకమిటీలు ఏర్పాటు చేశారు. ఇక్కడే అసలు కథ ప్రారంభం. చిత్రం ఏమిటంటే ఈ కమిటీ నివేదికకు నిర్దిష్ట కాలపరిమితి విధించలేదు. ఇంతవరకు అదేమి చేసిందో మనకు తెలియదు. గతేడాది జూన్‌లో ఉప కమిటీలు నివేదికలు సమర్పిస్తాయని చెప్పారు. తరువాత ఎలాంటి సమాచారమూ లేదు. సాగు చట్టాలను వేగంగా తెచ్చిన ప్రభుత్వం దీని నివేదిక పట్ల ఎందుకు అంత శ్రద్ధ చూపటం లేదు ?గతంలో సుప్రీం కోర్టు కమిటీ వేసిన నివేదిక, ఆ సాగు చట్టాలను వెనక్కు తీసుకున్న తరువాత నాలుగు నెలలకు బహిర్గతమైంది. దానిలోని అంశాలు అంతకు ముందు ప్రభుత్వం చేసిన వాదనలు తప్ప మరొకటి కాదు. అందుకే రైతు సంఘాలు తిరస్కరించాయి. ప్రభుత్వం వేసిన కనీస మద్దతు ధరల కమిటీ నివేదిక లోక్‌సభ ఎన్నికలకు ముందే వస్తే అది రైతుల్లో చర్చకు దారి తీస్తుందన్న భయంతోనే కాలపరిమితి నిర్దేశించలేదు. కనీసం ముసాయిదా నివేదికలు కూడా సమర్పించలేదు. అది ఎప్పుడు వస్తుందో, ఏం సిఫార్సు చేస్తుందో ఆ పైవాడికే ఎరుక.రామాలయ నిర్మాణం పూర్తిగాక ముందే ప్రారంభోత్సవం జరపటం గురించి శంకరాచార్యులు అభ్యంతరం తెలిపారు. మనం కొత్త ఇల్లు కట్టుకున్నపుడు పూర్తిగాక ముందే ప్రవేశ పూజలు చేసి తరువాత మిగతా పనులు చూసుకోవటంలేదా అని అనేక మంది సమర్ధించారు. నిజమే, ఇదే పద్ధతి ఇతర వాటికి ఎందుకు వర్తింపచేయటం లేదు? తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు.

# ఆశ.. నిరాశేనా!

## బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉద్యోగ, పారిశ్రామిక వర్గాలు

న్యూఢిల్లీ,

కేంద్ర బడ్జెట్ అనగానే యావత్తు దేశంలోని అన్ని రంగాలూ ఎన్నో ఆశలు పెట్టుకుంటాయి. ముఖ్యంగా వ్యాపార, పారిశ్రామిక వర్గాలు, వేతన జీవుల నుంచి డిమాండ్లు కోకొల్లలు. అయితే ఈసారి వస్తున్నది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్. లోక్‌సభ ఎన్నికలకు ముందు తాత్కాలిక పద్దును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. దీంతో పెద్దగా ప్రకటనలేవీ ఉండబోవన్న అంచనాల మధ్య ఆశావహుల్లో ఒక్కసారిగా నీరసం నెలకొంటున్నది. అయినప్పటికీ ఎన్నికల దృష్ట్యా మోదీ సర్కారు ఏవైనా తాయిలాలు అందిస్తుందేమోనన్న ఊహాగానాలూ వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటికే ఆదాయ పన్నుల వంటి వాటి జోలికి వెళ్లే అవకాశాల్లేవని మంత్రి నిర్మలా సీతారామన్ సంకేతాలిచ్చారు. అయినా పన్ను శ్లాబులు, రేట్లను సవరించాలన్న డిమాండ్లు మాత్రం వస్తూనే ఉన్నాయి. అందరికీ బీమాతోపాటు పొదుపునకు పెద్దపీట వేసేలా ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, చర్యలను అంతా ఆశిస్తున్నారు.

### ఆతిథ్య రంగం నుంచి..

ఆతిథ్య రంగాన్ని ఉత్సాహపర్చేలా బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఏవైనా నిర్ణయాలు తీసుకుంటుందా? అన్న కోణంలో హొటల్స్ యాజమాన్యాలు ఎదురుచూస్తున్నాయి. పర్యాటకుల్ని ఆకట్టుకునేలా మౌలిక సదుపాయాల కల్పనకు నిధులను కేటాయించాలని హిల్టన్ గోవా జనరల్ మేనేజర్ అమన్‌దీప్ సింగ్ గ్రోవర్ అంటున్నారు. ద్రవ్యోల్బణం కారణంగా టూరిస్టులు వెనుకడుగు వేస్తున్నారని, వ్యయ భారం నుంచి ఊరట లభించేలా ప్రభుత్వం వైపు నుంచి చర్యలుంటే బాగుంటుందని హయత్ సెంట్రిక్ జనరల్ మేనేజర్ శిల్పి ఖన్నా అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఆతిథ్య రంగం తీవ్ర నష్టాలను చవిచూసిందని గుర్తుచేశారు. ఇప్పటికీ వాటిని భర్తీ చేసుకోలేకపోతున్నామని వాపోయారు. లీవ్ ట్రావెల్ అలవెన్సు (ఎల్‌టీఏ)లపై పన్నులను తొలగించాలని కోరుతున్నారు.

### మూలధన వ్యయంపై దృష్టి పెట్టాలి

ఈ మధ్యంతర బడ్జెట్‌లోనూ మూలధన వ్యయంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ అన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు ఇంకా బలహీనంగానే ఉన్నాయని, వీటిలో జోష్ పెరిగితేనే భారత ఆర్థిక వ్యవస్థకూ ఉత్సాహం వస్తుందని అభిప్రాయపడ్డారు.

### 55 శాతానికి ద్రవ్యలోటు

ఈ ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను కేంద్ర ప్రభుత్వం ద్రవ్యలోటును రూ.17.86 లక్షల కోట్లుగా నిర్దేశించుకున్నది. దేశ జీడీపీలో ఇది 5.9 శాతాన్ని మించవద్దనుకున్నది. అయితే ఇందులో 55 శాతం నిరుడు డిసెంబర్ ఆఖరు నాటికి నమోదైందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) బుధవారం తెలియజేసింది. గత ఏడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య ప్రభుత్వ ఖర్చులు రూ.30.54 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఆదాయం రూ.20.71 లక్షల కోట్లుగా ఉన్నది. దీంతో ద్రవ్యలోటు రూ.9.83 లక్షల కోట్లుగా నమోదైంది. నిర్దేశిత రూ.17.86 లక్షల కోట్లలో ఈ మొత్తం 55 శాతానికి సమానంగా ఉన్నట్టు సీజీఏ ప్రకటించారు. ప్రభుత్వ ఆదాయాన్ని మించి వ్యయాలుంటే వాటి మధ్య ఉన్న వ్యత్యాసాన్నే ద్రవ్యలోటుగా పరిగణిస్తారన్న విషయం తెలిసిందే.



# బంగారానికి ధరాఘాతం

## దేశంలో గత ఏడాది తగ్గిన గిరాకీ

## 3 శాతం క్షీణతతో 747.5 టన్నులకే పరిమితం

గత ఏడాది దేశీయంగా పసిడి అమ్మకాలు 3 శాతం క్షీణించాయి. పెరుగుతున్న బంగారం ధరలే ఇందుకు కారణం. అయినప్పటికీ ఈ ఏడాది దేశంలోకి బంగారం దిగుమతులు డిమాండ్‌ను మించి జరుగవచ్చు. చాలా దేశాలతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ) కలిసొస్తాయనిపిస్తున్నది.

ముంబై, దేశంలో బంగారం గిరాకీ గత ఏడాది తగ్గుముఖం పట్టింది. 2022తో పోల్చితే 2023లో గోల్డ్ డిమాండ్ 3 శాతం పడిపోయినట్టు బుధవారం 'గోల్డ్ డిమాండ్ ట్రెండ్స్ రిపోర్టు 2023' పేరిట విడుదలైన ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) నివేదికలో స్పష్టమైంది. నిరుడు 747.5 టన్నులకే పరిమితమైనట్టు చెప్తున్నారు. అంతకుముందు ఏడాది 774.1 టన్నులుగా ఉన్నదని పేర్కొంటున్నారు. అధిక ధరలు, తీవ్ర ఒడిదొడుకులే ఇందుకు కారణమని డబ్ల్యూజీసీ అంటున్నది. కాగా, ధరలు స్థిరంగా ఉంటే ఈ ఏడాది 800-900 టన్నుల పసిడి అమ్ముడుపోగలదని మండలి ఈ సందర్భంగా అంచనా వేస్తున్నది.

ప్రపంచవ్యాప్తంగా..

ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ డిమాండ్ నిరుడు 5 శాతం దిగజారి 4,448.4 టన్నులుగానే ఉన్నట్టు డబ్ల్యూజీసీ వెల్లడించింది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఈటీఎఫ్)ల నుంచి పెట్టుబడులు తరలిపోవడం ప్రభావితం చేసినట్టు చెప్తున్నది. అంతకుముందు రెండేండ్లలోనూ గోల్డ్ ఈటీఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ జరిగిందని డబ్ల్యూజీసీ గుర్తుచేస్తున్నది. ఇక 2013 నుంచి ఎన్నడూ లేనంతగా యూరప్‌లో డిమాండ్ క్షీణించిందని 180 టన్నులకు పతనమైనట్టు ప్రపంచ స్వర్ణ మండలి తెలియజేసింది. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంక్‌ల పసిడి కొనుగోళ్లు నిరుడు 45



టన్నులు తగ్గి 1,037 టన్నులుగానే ఉన్నాయి. చైనా బ్యాంక్ మాత్రం 225 టన్నులతో ముందున్నది. అయితే అంతర్జాతీయ ఉద్రిక్తతలు, వాణిజ్య ఆందోళనలు, ఎన్నికల నడుమ మదుపరులు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తే.. ఈ ఏడాది డిమాండ్ పెరుగవచ్చున్న ఆశాభావాన్ని డబ్ల్యూజీసీ వ్యక్తం చేసింది.

# పేటీఎంకు ఆర్బీఐ షాక్

## పేమెంట్స్ బ్యాంక్‌పై కఠిన ఆంక్షలు

## ఈ నెల 29 తర్వాత దాదాపు అన్ని సేవలు బంద్

ముంబై,

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొరడా ఝుళిపించింది. బుధవారం పెద్ద ఎత్తున ఆంక్షలు విధించింది. దీంతో ఈ నెల 29 తర్వాత దాదాపుగా అన్ని పీపీబీఎల్ సేవలు నిలిచిపోనున్నాయి. కస్టమర్ అకౌంట్లు, వ్యాలెట్లు, ఫాస్టాగ్స్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు (ఎన్‌సీఎంసీ)లు, ఇతర సాధనాల్లో టాప్-అప్‌లు లేదా డిపాజిట్లను అంగీకరించడానికి వీల్లేదని పీపీబీఎల్‌కు ఆర్బీఐ తేల్చి చెప్పింది. అయితే వడ్డీ, క్యాష్‌బ్యాక్స్ లేదా రిఫండ్స్‌ను కస్టమర్లకు ఎప్పుడైనా చెల్లించుకొనే వెసులుబాటు కల్పించింది. 'పీపీబీఎల్ కస్టమర్లు తమ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఫాస్టాగ్స్, ఎన్‌సీఎంసీల్లో బ్యాలెన్స్ ఉంటే దాన్ని ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉపసంహరించుకోవడం లేదా వాడుకోవడం చేయవచ్చు' అని ఆర్బీఐ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. దీంతో బ్యాంక్ నుంచి పోయేదే తప్ప.. వచ్చే ఆదాయ మార్గాలన్నీ మూసుకుపోయినట్టైంది.


### అడుగడుగునా నిర్లక్ష్యం?

పీపీబీఎల్ నిబంధనల ఉల్లంఘనలు, పర్యవేక్షణ లోపాలు.. ఆర్బీఐకి తెగ చికాకును తెప్పించాయని, అందుకే ఇంతటి కఠిన ఆంక్షలు వచ్చాయంటున్నారు. ఇప్పటికే కొత్త కస్టమర్లను చేర్చుకోకుండా బ్యాంక్‌పై నిషేధం ఉన్నది. 2022 మార్చి 11నే ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో తాజా నిర్ణయం పీపీబీఎల్‌కు శరాఘాతంలా పరిణమించింది. కాగా, ఎక్స్‌టర్నల్ ఆడిటర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగానే రిజర్వ్ బ్యాంక్ ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ రిపోర్టుల్లో బ్యాంక్ నిర్లక్ష్యం బయటపడటంతోనే ఆర్బీఐ కన్నెర్ర చేసినట్టు చెప్తున్నారు. పీపీబీఎల్.. నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్టు ఓ ప్రకటనలో సెంట్రల్ బ్యాంక్ కూడా స్పష్టం చేసింది. ఇక వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, పేటీఎం పేమెంట్స్ సర్వీసెస్‌లకు చెందిన 'నోడల్ అకౌంట్స్'నూ రద్దు చేయనున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. మార్చి 15 తర్వాత ఈ ఖాతాల్లో ఏ లావాదేవీని అనుమతించబోమన్నది. పీపీబీఎల్‌లో వన్97 కమ్యూనికేషన్స్‌కు 49 శాతం వాటా ఉన్నది. మరోవైపు నిబంధనల్ని పాటించట్లేదని తెలియడంతో ఎన్‌హెచ్ఏఐ అనుబంధ సంస్థ ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్ఎంసీఎల్) కొత్త ఫాస్టాగ్స్‌ను జారీ చేయకుండా పీపీబీఎల్‌ను నిషేధించింది. కాగా, ఈ మొత్తం వ్యవహారంపై పీపీబీఎల్ ఏవిధంగానూ స్పందించలేదు.



# సామాజిక న్యాయంతోనే సార్థకత

మహాత్మా జ్యోతిరావు పూలే భావాలతో ప్రభావితమై, బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలతో తనను తాను పదును పెట్టుకొని, కారల్ మార్క్స్ ఆశయాలను శ్వాసించి సామాజిక న్యాయ జెండాను ఎగరేసిన మహనీయుడు కర్పూరీ ఠాకూర్. ప్రజల మనిషి, బలహీనవర్గాల పట్ల అమితమైన ప్రేమ గల జననాయకుడాయన. నిస్వార్థం, త్యాగం కలగలిపిన వ్యక్తిత్వం ఆయనది. బలహీనవర్గాల ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేసిన కర్పూరీ అసలు పేరు కర్పూరీ ప్రసాద్ ఠాకూర్.స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ అంబేద్కర్ సిద్ధాంతాలతో ప్రభావితమై కాంగ్రెస్‌కు, గాంధీకి దూరంగా ఉంటూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారు. ఓబీసీ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు. రామ్ మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ ఆలోచనల వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఆయన అనంతర కాలంలో సోషలిస్టు నేపథ్యం ఉన్న నాయకుల్లో దిగ్గజంగా ఎదిగారు. జయప్రకాష్ నారాయణకు అతి




సన్నిహితుడైన కర్పూరీ ఎమర్జెన్సీ సమయంలో ఆయనతో కలిసి పోరాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తి.బీహార్ రాష్ట్రానికి తొలి కాంగ్రెసేతర సీఎంగా చరిత్ర సృష్టించిన ఆయన రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1970–71 వరకు మొదటి పర్యాయం 1977–79 వరకు రెండో పర్యాయం ఆ పదవిలో కొనసాగిన కర్పూరీ ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయానికి ప్రతిరూపం.

భారతరత్నతో ఊరించకుండా బీసీ కులగణనను చేపట్టి, రాజకీయ రిజర్వేషన్లు కల్పించి, సామాజిక న్యాయం దిశగా అడుగులు వేసినప్పుడే కర్పూరీ ఠాకూర్‌కు ఇచ్చిన భారతరత్నకు అర్థం, పరమార్థంవెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవితాంతం పోరాడిన ఆయన తాను సీఎంగా ఉన్న కాలంలో వాటిని అమలు చేసి చూపించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనుకబడిన కులాలకు 26 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న మంగేరిలాల్ కమిషన్ సిఫారసులను 1978లో అమలు చేశారు. ఈ రిజర్వేషన్ పాలసీనే కర్పూరీ ఠాకూర్ ఫార్ములాగా ప్రసిద్ధిగాంచింది. మండల్ కమిషన్‌కు ఈ సిఫారసులే ప్రేరణగా నిలిచాయి. అయితే ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడం జనతా పార్టీలోని కొందరు నాయకులకు నచ్చలేదు. దీంతో ఆయన్ను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు వారంతా కుట్రలకు తెరలేపారు. తద్వారా రిజర్వేషన్ విధానాన్ని నీరుగార్చాలన్నది వారి పన్నాగం. అందుకోసం దళితుడైన రామ్ సుందర్ దాస్‌ను సీఎం అభ్యర్థిగా ప్రతిపాదించి ఆ నాయకులు అనుకున్నది సాధించారు.ముఖ్యమంత్రిగా రెండుసార్లు పనిచేసినా మరణించిన తర్వాత ఆయనకంటూ మిగిలిన ఆస్తి పెంకుటిల్లే. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు ఆయన ఎంతటి ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారన్నది. పేదరికం వెంటాడినా, ఏనాడు అధికారాన్ని దుర్వినియోగం చేయకపోవడం విశేషం.బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా పితౌంజియా గ్రామంలో కర్పూరీ జన్మించారు. విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమం పట్ల ఆకర్షితుడైన కర్పూరీ 26 నెలల జైలు జీవితాన్ని గడిపారు. స్వాతంత్ర్యానంతరం సొంత గ్రామంలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. అనంతర కాలంలో రాజకీయాల్లో అడుగుపెట్టి.. 1952లో సోషలిస్ట్ పార్టీ తరఫున తేజాపూర్ విధానసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1970లో టెల్కో కార్మికుల ఉద్యమానికి మద్దతుగా ఆమరణ నిరాహార దీక్ష చేసిన ఆయన జననాయక్‌గా ప్రసిద్ధిచెందారు. ఆ క్రమంలోనే రెండుసార్లు ముఖ్యమంత్రిగానూ సేవలందించారు. 1979లో జనతా పార్టీ చీలిపోయినప్పుడు చరణ్‌సింగ్ వర్గానికి అండగా నిలిచిన కర్పూరీ 1988 ఫిబ్రవరి 27న మరణించారు. ఆయన మరణానంతరం పితౌంజియా గ్రామం పేరు కర్పూరీగా స్థిరపడిపోయింది.సంఘ సంస్కరణలు, సాంఘిక చైతన్యమే లక్ష్యంగా పరిపాలన సాగించిన కర్పూరీ స్ఫూర్తిగా కేంద్ర ప్రభుత్వాలు తమ అజెండాలను మార్చుకుని బీసీల అభ్యున్నతికి పాటుపడాల్సిన అవసరం ఉన్నది. సరిదిద్దలేని చారిత్రక అన్యాయాన్ని ఇన్నేండ్లు మహా బోనంగా మోసిన జాతీయ పార్టీలు ఇప్పుడిప్పుడే బీసీల గడపలను తొక్కుతున్నాయి. అవకాశవాదం కోసమో, ఆశయ సాధనకో, ప్రత్యర్థి కాంగ్రెస్‌ను నిలువరించటానికో, బీసీ వర్గాలను దగ్గర చేసుకోవటానికో, దేనికైతేనేం దార్శనికుడు కర్పూరీ మరణించిన 35 ఏండ్లకు ఆయన్ను బీజేపీ గుర్తించింది. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్నను ప్రకటించడం గర్వించదగిన పరిణామం.దేశ జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మారింది. జాతీయ పార్టీల ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలతో కల్పిస్తున్న రిజర్వేషన్లు కేంద్రంలో 20 శాతానికి, రాష్ట్రాల్లో 25 శాతానికి మించి అమలు కావటం లేదు. సంక్షేమ పథకాలతో సరిపుచ్చకుండా బీసీ లక్ష్యాల పట్ల సామాజిక దృక్పథంతో అన్నిరంగాల్లో సామాజిక న్యాయం కల్పించినప్పుడే బీసీలపై ఉన్న ప్రేమ నిజమవుతుంది.

# ఆటోవాలా ఆగమాగం

మాది ఉమ్మడి నల్గొండ జిల్లా. నా సోదరుడు స్వగ్రామంలో ఉపాధి లేక హైదరాబాద్‌కు వలసొచ్చి ఆటో



డ్రైవర్‌గా జీవిస్తున్నాడు. గతంలో పొద్దంతా కష్టపడి రూ.1,500 - 2000 వరకు సంపాదించేవాడు. ఆటో అద్దె రూ.400 పోను, మిగిలిన వాటితో కుటుంబాన్ని పోషించుకునేటోడు. ఇది నెల కిందటి వరకు. 'మార్పు రావాలి- కాంగ్రెస్ కావాలి' అంటూ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ రాకతోనే మార్పు మొదలైంది. ఆటో డ్రైవర్ల జీవితాల్లో ఊహించని మార్పు వచ్చింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి తలకిందులైంది. గిరాకీలేకపోవడంతో పొద్దంతా అడ్డా మీదనే కూర్చొని ఉత్తచేతులతోనే ఇంటికి వెళ్తున్నారు. కుటుంబంతో పాటు

పస్తులుంటున్నారు.మా సోదరుడు గతంలో పొద్దంతా ఆటో నడిపి, సమయానికి ఇంటికొచ్చి కుటుంబంతో

హాయిగా ఉండేవాడు. కానీ, ఇప్పుడు ఉచిత బస్సు పుణ్యమాని గిరాకీల్లేక ఎప్పుడు పోతుండో, ఏ అద్దుమరాత్రి వస్తుండో అర్థం కాని పరిస్థితి. కనీసం బువ్వ కూడా తినడం లేదు. గత నెల రోజులుగా మా తమ్ముడు లెక్కనే రాష్ట్రవ్యాప్తంగా వేల కుటుంబాలు బాధపడుతున్నాయి. కుటుంబం గడుస్తలేదని మనోవేదనతో, ఫైనాన్షియర్లు పెట్టే వేధింపులు భరించలేక దాదాపు 14 మంది తనువు చాలించినట్టు వార్తల్లో చూశాం. ప్రభుత్వం తక్షణమే స్పందించకుంటే ఈ సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉన్నది.

గత నెల రోజులుగా గిరాకీ లేకపోవడంతో తన భార్య తాళి తాకట్టు పెట్టి నా సోదరుడు ఆటో అద్దె కడుతుండు. ఇంతటి దుర్భర పరిస్థితి నా జీవితంలో వస్తుందనుకోలేదని మథనపడుతున్నాడు. బస్సుల్లో రద్దీ

పెరగడంతో ఒకరిద్దరు దివ్యాంగులు మాత్రమే ప్రస్తుతం ఆటో ఎక్కుతున్నారు. విశాల హృదయంతో ఏ ఒక్కరైనా స్పందించకపోతారా అనే చిన్న ఆశతో ఈ కథనాన్ని రాస్తున్నా. నా సోదరుడి లెక్కనే ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్క ఆటో డ్రైవర్‌కు మేలు జరిగినా నా అక్షరాలకు అర్థం చేకూరినట్టే.ఆటో నడుపుకొంటూ బతుకుతున్నోళ్ల

నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్ను కొట్టింది. బువ్వ తిన్నా, తినకున్నా ఆటో అద్దె కట్టాల్సిందే. ఫైనాన్స్ వాళ్లు ఊరుకోరుగా. మరి ఆటో అద్దె కట్టేదెలా? ఫైనాన్స్‌లు, ఇతర ఈఎంఐలు, ఇంటి అద్దెలు చెల్లించేదెలా? ఇన్నేండ్లు గౌరవంగా బతికిన ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్ల మీదకి వస్తున్నాయి. ఇన్ని రోజులు బస్తీల్లో గౌరవంగా బతికిన డ్రైవర్లు ఫైనాన్షియర్ల వేధింపులకు తాళలేక తనువులు చాలిస్తున్నారు. ఉచిత బస్సుకు ఆటోవాళ్లు వ్యతిరేకం కాదు, కానీ వారి బతుకులకు భరోసా లేకుండాపోయింది. ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. రూ.12 వేలు ఏమూలకు సరిపోవు. దాన్ని రూ.25 వేలకు పెంచి వెంటనే అందించాలి.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆటోలో ప్రయాణించి స్వయంగా సమస్యను తెలుసుకోవడంతో ఆటోడ్రైవర్లలో విశ్వాసం పెరిగింది. మా పక్షాన నిలబడే బలమైన నాయకుడు ఉన్నాడనే ధీమా కలిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి న్యాయం చేస్తారనే నమ్మకం ఏర్పడింది.కొందరు మేధావులు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి మద్దతుగా ఉచిత బస్సు పథకం వల్ల ఎలాంటి నష్టం జరగడం లేదని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ బడుల వల్ల ప్రైవేట్ బడులకు ఏమైనా నష్టం జరిగిందా? ప్రభుత్వ దవాఖానలతో ప్రైవేట్ ఆసుపత్రులకు నష్టం వస్తుం దా? అని చెప్తూ ఉచిత బస్సు వల్ల ఆటో డ్రైవర్లకు ఏం నష్టం వాటిల్లుతుందని గుడ్డిగా వాదిస్తున్నా రు. ఇది చాలా దురదృష్టకరమని చెప్పాలి. నష్టం జరిగిందా? లేదా? అనేది తెలియాలంటే ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను అడగండి. వారి రోదన, దుఃఖాన్ని చూడండి. అనాథలైన చిన్నారుల దుస్థితిని చూసి మాట్లాడాలి.ప్రజాపాలన అంటే ప్రజలందరూ సంతోషంగా ఉంటారేమో అనుకున్న. కానీ, కష్టం చేసుకొని బతికేటోళ్లను రోడ్డుపాలు చేస్తారనుకోలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వ్యతిరేకతను కాంగ్రెస్ ఎదుర్కోకతప్పదు.

# దామగుండం.. గండం

ప్రభుత్వాలు మారినప్పుడు కొన్ని పనులు ఆగిపోతాయి. మరికొన్ని యథావిధిగా సాగిపోతాయి. ఎవరు దేనికి అసలుసిసలు కర్తలు అనే విషయంలో కొంత గందరగోళం ఏర్పడటం సహజమే. ముఖ్యంగా వివాదం ఏర్పడినప్పుడు బాధ్యత అవతలివారి మీదకు తోసేయడమూ జరుగుతుంది. దామగుండం నేవీ రాడార్ కేంద్రానికి భూకేటాయింపు పరిస్థితి ఇందుకు ఓ ఉదాహరణ. వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్స్‌కు అవసరమయ్యే స్థలం కేటాయించాలంటూ 2010లో నౌకాదళం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. 2014లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వికారాబాద్ ప్రాంతంలోని దామగుండం అడవుల్లో ఈ రాడార్ కేంద్రం నిర్మాణానికి అవసరమైన 1,174 హెక్టార్ల భూమి బదిలీకి సంబంధించి మొన్న జనవరి 24న ఒప్పందం కుదిరింది. ఈ మూడూ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండగానే జరిగాయన్నది విస్పష్టం. 'సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో' ఈ ఒప్పందం కుదిరిందని సమాచార శాఖ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. అన్నిరకాల అనుమతులు లభించేలా ఆయన 'చర్యలు' తీసుకున్నారని అందులో ప్రశంసించారు కూడా. అయితే ఇది అంత ఆషామాషీ వ్యవహారం ఏమీ కాదు.దామగుండం అడవులకు ఈ కేంద్రం వల్ల ముప్పు ఏర్పడుతుందని, మూసీ, ఈసీ నదుల పర్యావరణం ప్రమాదంలో పడుతుందని స్థానికులు, పర్యావరణవాదులు మొదటి నుంచీ అభ్యంతరం చెప్తున్నారు. ఇందుకు సంబంధించి అనేక విజ్ఞాపనలు అందాయి. కోర్టుల్లో కేసులూ దాఖలయ్యాయి. ఇలా రకరకాలుగా ప్రజల నుంచి, ఉద్యమకారుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన కారణంగానే కేసీఆర్ ప్రభుత్వం ముందుకు వెళ్లలేదు. గత ప్రభుత్వ నిర్ణయాలపై సమీక్షలంటూ హడావుడి చేసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందువల్లనో దీని జోలికి వెళ్లలేదు. కానీ, ఆగమేఘాల మీద నేవీ అధికారులను పిలిపించుకుని ఒప్పందం కానిచ్చేసింది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం



కారణంగా భూముల కేటాయింపు ముందుకు సాగలేదని సీఎంవో గ్రూప్ సామాజిక మాధ్యమాల్లోని అధికారిక సైట్లలో చాటింపు వేసింది. మరోవైపు ప్రభుత్వ వర్గాలు భూకేటాయింపు తమ గొప్పేనని జబ్బలు చరుచుకోవడం గమనార్హం. దీని సారాంశం ఏమిటి? కేసీఆర్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే దీనిపై ఆసక్తి చూపలేదనేగా ఇది తెలియజేస్తున్నది? రాడార్ కేంద్రంపై ప్రభుత్వం ఉరుకులాటను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఓవైపు మూసీ సుందరీకరణ చేపడతామని అంటున్న ప్రభుత్వం ఆ నది క్యాచ్‌మెంట్ ప్రాంతంలో కమ్యూనికేషన్స్ వ్యవస్థ ఏర్పాటును అనుమతించవద్దని పర్యావరణవాదులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చూపిన అతితొందర సహజంగానే వివాదాల్లో చిక్కుకుంది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్వయంగా వెళ్లి స్థానికులతో మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి మింగుడుపడటం లేదు. తాజా పరిణామాలతో ఆత్మసమర్థనలో పడిన రాష్ట్ర అటవీ మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ ప్రభుత్వమే భూమి కేటాయించిందని ఓ అబద్ధాన్ని వండివార్చారు. పైన తెలిపిన విషయాలు ఇందులో ఇసుమంత కూడా వాస్తవం లేదని స్పష్టం చేస్తున్నాయి. అక్కడ సీఎం తన గొప్ప అంటుంటే మంత్రి మాత్రం ఇది బీఆర్ఎస్ వల్లనే జరిగిందని తప్పించుకోజూస్తున్నారు. కాంగ్రెస్ మార్కు రెండు నాల్కల ధోరణి, స్థానిక అంశాలు, ఆకాంక్షల పట్ల అలక్ష్య ధోరణి ఇందులో తేటతెల్లమైపోతున్నది. దామగుండం అటవీ పరిరక్షణ సమితి వేసిన కేసులో రాష్ట్ర హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ ప్రాంతంలోని సున్నితమైన పర్యావరణాన్ని కాపాడాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పింది. దేశ రక్షణ అవసరమేనని, అదే సమయంలో పర్యావరణ రక్షణ కూడా ముఖ్యమేననే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# కేంద్ర బడ్జెట్ నిరాశ పర్చింది

-ఏ వర్గాన్ని సంతృప్తి పర్చలేదు

-ఎలాంటి ఊరట లేని బడ్జెట్

-కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై స్పందించిన భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ నేత కె కేశవరావు, లోక్ సభ పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తి నీరాస నిస్పృహ తో కూడి ఉందని భారత్ రాష్ట్ర సమితి పార్లమెంటరీ పార్టీ నేత కె కేశవరావు, లోక్ సభ పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు.బడ్జెట్ ప్రసంగం సొంత డబ్బా లాగా ఉంది.అది చేశాం ఇది చేశామని లేనిపోని గొప్పలు చెప్పే ప్రయత్నం చేశారన్నారు.ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం రాజకీయ ప్రసంగాన్ని తలపించిందని, కానీ ఏ వర్గాన్ని సంతృప్తి పర్చలేకపోయిందని అన్నారు.నిర్మల సీతారామన్ ఆశలు రేకెత్తించే బడ్జెట్ పెడుతారనుకుంటే గతంలో లాగే నిరాశ ల్లోకి నెట్టేసే బడ్జెట్ పెట్టారని పేర్కొన్నారు.ఒక్క కొత్త సంక్షేమ పథకం గురించి కూడా బడ్జెట్ లో ప్రస్తావన చేయలేదనిదేశంలో ద్రవ్యోల్బనం నిరుద్యోగం పతాక స్థాయికి చేరుకున్నాయని నియంత్రణ చేసే దిశగా బడ్జెట్ లో ఎలాంటి ప్రస్తావన లేదని చెప్పారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే ప్రణాళిక లేదని ఉద్యోగాల ప్రస్తావన లేదని రైతులు వ్యవసాయం కు ఉపయోగ పడే విషయాలు లేవని అన్నారు.మధ్యంతర బడ్జెట్ లో సామాన్యులకు, ఉద్యోగులకు ఎలాంటి ఊరట లేదు. పన్నుల విషయం ఎలాంటి మార్పు లేదనీ చెప్పి అన్ని వర్గాల వారిని ఉసూరుమనిపించారని చెప్పారు.ఆదాయ పన్ను సంబంధించి స్టాండర్డ్ డిడక్షన్ సవరణ లేదని ద్రవ్యోల్బణం పెరుగుదలకు అనుగుణంగా సవరణ చేస్తారని 5 ఏళ్ల నుండి ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని ఈసారి కూడా వారికి తీవ్ర నిరాశే ఎదురైందని చెప్పారు.గత పది ఏళ్లల్లో ప్రత్యక్ష పనులు రాబడి మూడింతలు అయినట్లు స్వయంగా నిర్మల సీతారామన్ చెప్పారని అలా వచ్చిన రాబడిని పేదల సంక్షేమం కోసం ఖర్చు చేసేందుకు మోడీ ప్రభుత్వం సుముఖంగా లేనట్టు కనిపిస్తున్నదని తెలిపారు.పిఎం కిసాన్ సాయం పెంచుతారని రైతులు అనుకున్నారు.5 ఏళ్ల క్రితం 2019 మధ్యంతర బడ్జెట్ లో మొదలు పెట్టారు.. అప్పటి నుండి 6 వేలు మాత్రమే ఇస్తున్నారు.రైతు ఖర్చులు పెరిగాయి. పెట్టుబడి పెరిగింది.పెంచుతారని అనుకుంటే రైతులకు నిరాశే ఎదురైందని ధ్వజమెత్తారు.2022-23 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తామని చెప్పారు. ఒక్క మాట కూడా ఈరోజు ప్రస్తావించలేదన్నారు. వ్యవసాయ రంగానికి తక్కువ కేటాయింపులు (1.27 లక్షల కోట్లు) చేసి వ్యవసాయ రంగానికి, రైతులకు మొండి చేయి చూపారని విమర్శించారు.డీజిల్, పెట్రోల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యుడిపై భారం తగ్గించే ప్రయత్నం చేయలేదన్నారు.నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు.ఇప్పటికీ అమలు కాలేదు.బడ్జెట్ ప్రసంగంలో ఆ ప్రయత్నం గురించి చెప్పలేదన్నారు.ఆయిష్మాన్ భారత్ పథకం కింద అందించే కవరేజ్ 10 లక్షలకు పెంచుతారని పేదలు ఎదురు చూశారని కానీ పెంచలేదన్నారు.ఎప్పటిలాగే తెలంగాణకు మరోసారి మొండి చేయి చూపారు.విభజన హామీల అమలు హక్కుగా రావాల్సిన నిధుల గురించి ఎక్కడా ప్రస్తావన లేదన్నారు.మొత్తంగా ఎన్నికల వేళ ప్రచారం చేసుకునేందుకు బడ్జెట్ ప్రసంగాన్ని వాడుకున్నారు తప్ప దేశ ప్రజల భవిష్యత్తుకు ఎలాంటి భరోసా లేదని కేశవరావు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన కల్పించాలని తాసిల్దార్ కు వినతి పత్రం

**అక్షిత న్యూస్ రాయపర్తి**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాల నిర్వహించాలని ఈరోజు రాయపర్తి మండల తహసిల్దార్ శ్రీనివాస్ కు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్ట భద్రుల నియెజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమెదు. చివరి తేదీ సమీపిస్తున్నందున ఓటు హక్కు ఉన్న పట్టభద్రులు మరల ఓటు నమోదు చేసుకొనే విదంగా వీరితో పాటు కొత్త ఓటు హక్కు నమెదు చేసుకొనే విదంగా రాయపర్తి మండలంలోని అన్ని గ్రామాలలో అదికారుల ద్వారా అవగాహన కల్పించి పట్టభద్రులకి ఫారం 18 ఇవ్వాలని,గ్రాడ్యుమేట్ మరియు ఉద్యోగులు, నిరుద్యోగులు ఆన్లైన్ లో అప్లైయ్ చేసిన అనంతరం వారిని తహసీల్దార్ కార్యలయంకు డిగ్రీ ఒరిజినల్ సర్టిపికేట్ తీసుకొని రమ్మనటున్నారని, పై చదువుల అవసారల నిమిత్తం పట్టబద్రులు దగ్గర ఉండక పోవచ్చని, దీనికి బదులుగా వేరే ఏదైన గుర్తింపు కార్డును పరిగనలోకి తీసుకోవాలని వారు తహసిల్దార్ ను కోరారు. ఓటు నమెదు అవగాహన కోసం ముఖ్య కుడలిల లో ఫ్లెక్సీ లు బ్యానర్లు ఎర్పటు చేసి అవగాహన కల్పించాలని తాసిల్దార్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు తో పాటురాయపర్తి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు %ాఖ% ఆశ్రఫ్ పాషా మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి పాల్గొన్నారు.



# మరో రెండు గ్యారంటీలు అమలు చేద్దాం




### ఈ బడ్జెట్లోనే వాటికి నిధుల కేటాయింపు

### అర్హులందరికీ లబ్ధి చేకూరేలా పథకాల అమలు

### ఒక్క అర్హుడికి నష్టం జరగకుండా చూడాలి

### ప్రజాపాలన దరఖాస్తుల సమీక్షలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేద్దామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ లబ్ధి జరిగేలా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మరో రెండు గ్యారంటీల అమలుకు సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులపై గురువారం సచివాలయంలో కేబినేట్ సబ్ కమిటీ మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమావేశంలో ఉన్నారు. రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలపై సంబంధిత విభాగాల అధికారులతో చర్చించారు. ఈ మూడు గ్యారంటీల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వీటిలో రెండింటిని తక్షణమే అమలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం చెప్పారు. ఒక్కో గ్యారంటీ అమలుకు ఎంత ఖర్చవుతుంది.. ఎంత మందికి లబ్ధి కలుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ బడ్జెట్ లోనే వాటికి అవసరమైన నిధులు కేటాయించాలని సీఎం ఆర్థిక శాఖకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు మరోసారి కేబినేట్ సబ్ కమిటీతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రభుత్వం ప్రకటించిన అయిదు గ్యారంటీలకు అర్హులైన వారందరి నుంచి గ్రామసభలు, వార్డు సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. అయిదు గ్యారంటీలకు మొత్తం 1,09,01,255 దరఖాస్తులు నమోదయ్యాయి. జనవరి 12వ తేదీ నాటికే వీటికి సంబంధించిన డేటా ఎంట్రీ రికార్డు సమయంలో పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు నివేదించారు. వచ్చిన దరఖాస్తుల్లో కొందరు ఒకే పేరుతో రెండు మూడు దరఖాస్తులు ఇచ్చారని, కొన్నింటికి ఆధార్, రేషన్ కార్డు నెంబర్లు లేవని అధికారులు వివరించారు. అలాంటి దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన జరపాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అర్హులైన వారెవరూ నష్టపోకుండా ఒకటికి రెండు సార్లు సరి చూడాలని కోరారు. దరఖాస్తుల్లో తప్పులుంటే వాటిని సరిదిద్దుకునేందుకు ఎంపీడీవో ఆఫీసుల్లో లేదా తదుపరి నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో మరోసారి అవకాశమిచ్చే ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. గ్యారంటీల అమలుకు లేని పోని నిబంధనలు పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దని చెప్పారు. దరఖాస్తు చేసిన వారిలో అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. దరఖాస్తు చేయని వారుంటే.. నిరంతర ప్రక్రియగా మళ్లీ దరఖాస్తు చేసే అవకాశం కల్పించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజీపీ రవిగుప్తా, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు, సివిల్ సప్లయిస్ కమిషనర్ డీఎస్ చౌహన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హెూం శాఖ సెక్రటరీ జితేందర్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నాతాధికారులు పాల్గొన్నారు.

## పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

### ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తాం

### టూరిజం ప్రోత్సాహానికి వడ్డీలేని రుణాలు

### బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో :**

దేశంలో టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్లో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25పై మంత్రి ప్రసంగించారు. దేశంలో ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ఆమె తెలిపారు. టూరిస్ట్ హబ్ గా లక్షద్వీప్ ను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. లక్షద్వీప్ లో టూరిజం అభివృద్ధికి మౌళిక వసతులను పెంచనున్నట్లు చెప్పారామె. టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అయోధ్యలో రామాలయం నిర్మించామని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. దేశంలో పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేస్తున్నామని..1000 కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చామని ఆమె తెలిపారు. దేశంలోని మరిన్ని నగరాలకు మెట్రో రైళ్లు విస్తరించనున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కొత్త రోడ్, రైలు కారిడార్లను అందుబాటులోకి తెస్తున్నామని.. మూడు మేజర్ రైల్వే కారిడార్ల నిర్మాణం జరుగుతుందని మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.దేశంలో పర్యాటక కేంద్రాల అభివృద్ధిని వేగవంతం చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పర్యాటక రంగంలో అభివృద్ధి వేగవంతమవుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ క్రమంలో టైర్ 2, టైర్ 3 నగరాలను విమానాల ద్వారా అనుసంధానిస్తామని తెలిపారు. దీంతోపాటు లక్షద్వీప్లో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని అన్నారు. భారతీయులు పెద్ద సంఖ్యలో వెళ్లే ద్వీప సమూహ దేశమైన మాల్దీవులతో దౌత్యపరమైన వివాదం తర్వాత చాలా మంది భారతీయులు లక్షద్వీప్ను ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా చూస్తున్నారని గుర్తు చేశారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. 75 వేల కోట్ల రుణాన్ని వడ్డీ లేకుండా ఇచ్చామని ప్రస్తావించారు. ఎఫ్డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు.జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బ్జడెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి సంబంధించిన రోడ్మ్యాప్ను ఇందులో ప్రదర్శించనున్నారు. మౌలిక సదుపాయాల కోసం 11 శాతం ఎక్కువగా ఖర్చు చేయనున్నారు. జనాభా పెరుగుదలపై కమిటీని ఏర్పాటు చేశారు.



## నర్సింగ్ ఆఫీసర్ లుగా సత్తా చాటిన ఆత్మకూర్ యూత్

ఇద్దరు నెమ్మికల్లు గ్రామ వాసులు

ఒకరు ఆత్మకూర్ మండల కేంద్ర వాసి

నర్సింగ్ ఆఫీసర్ లుగా ఉద్యోగం పొంది ఔరా అనిపించారు....

కృషి... పట్టుదల ఉంటే సాదించలేనిది ఏది లేదని మరోసారి నిరూపించిన యువకులు

యువతకు ఆదర్శముగా ఈ ముగ్గురు

ఈ యువకులకు పలువురి అభినందనల వెల్లువ......

**ఆత్మకూర్, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూరు మండల యువకులు సత్తా చాటారు.. మొత్తం మండలానికి మంచి గుర్తింపు తెచ్చారు. ఏకంగా ముగ్గురు యువకులు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం పలువురిని సంబరమాచార్యలకు గురిచేసింది. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదు అని ఈ యువకులు నిరూపించారు. ఆత్మకూరు మండలానికి చెందిన ఒక యువకుడు.... మండల పరిధిలోని నెమికల్లు గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులు ఈ విజయాన్ని సాధించారు. వీటితోపాటు మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ విజయానికి ఎంతో గర్వపడుతూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టుదలకు పేదరికం ఏది అడ్డు రాదని మరోసారి రుజువు అయింది.... వీరిని చూసి ఎంతోమంది ఆదర్శంగా తీసుకొని అదే బాటలో పయనిస్తున్నట్టు సమాచారం. కృషితో నాస్తి దుర్భిక్షం అనే నానుడి కరెక్టుగా సరిపోయే విధంగా ఈ యువకులు నిరూపించారు.... మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే......ఆత్మకూర్ మండల పరిధిలోని నిమ్మికల్లు గ్రామానికి చెందిన బొల్లెపాక జగన్ ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బొల్లెపాక జగన్ ను పలువురు బంధుమిత్రులు గ్రామస్తులు వారిని అభినందించారు. నా కృషికి సంతోషానికి మూలా కారణం మా అక్కయ్య న్నారు. స్వర్గస్తులైన తల్లి తండ్రుల దీవెనలు కోరుకున్నారు. అభినందించారు. తండ్రి వెంకటయ్యనెమ్మికల్లు గ్రామ వాసి చెరుకుపల్లి లక్ష్మణ్ కి నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగంఆత్మకూర్ మండల పరిధిలోని నిమ్మికల్లు గ్రామానికి చెందిన మరో యువకుడు చెరుకుపల్లి లక్ష్మణ్ ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు.







ఈ సందర్భంగా చెరుకుపల్లి లక్ష్మణ్ ను తండ్రి గురువయ్య తల్లి నాగమ్మ తో పాటు మా అక్క మా అన్న నా విజయంలో తోడ్పాటు అందించారన్నారు....పలువురు బంధుమిత్రులు గ్రామస్తులు లక్ష్మణ్ ని అభినందించారు.

**నర్సింగ్ ఆఫీసర్ గా బొడ్డు నాగార్జున**

ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు నాగార్జున ఇటీవల నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ ఫలితాలలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున ను అమ్మ, అన్నవ దినలు, అక్క బావాలు పలువురు బంధుమిత్రులు గ్రామస్తులు నాగార్జునని అభినందించారు. స్వర్గస్తులైన తండ్రి వెంకటయ్య దీవెనలతోనే విజయం సాదించానన్నారు .

# కన్నప్ప కోసం కసరత్తులు

మంచు విష్ణు టైటిల్ రోల్‌ని పోషిస్తున్న పాన్ ఇండియా చిత్రం ' కన్నప్ప'. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. ప్రభాస్ శివుడి పాత్రలో నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇటీవల న్యూజిలాండ్‌లో లాంగ్ షెడ్యూల్ పూర్తి చేసుకున్న చిత్ర బృందం ఇండియాకు తిరిగొచ్చింది. తాజా సమాచారం ప్రకారం ఈ నెల రెండోవారంలో మొదలయ్యే తాజా షెడ్యూల్‌లో ప్రభాస్ జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది. భారీ స్థాయిలో తీర్చిదిద్దిన సెట్‌లో ప్రభాస్‌పై కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. తన పాత్ర కోసం ప్రభాస్ ఇప్పటికే కసరత్తులు పూర్తి చేశారని, ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ఆయన పాత్ర సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు.





# ధమ్ బిర్యాని లాంటి సినిమా

చెప్పాలని ఉంది, అలాంటి సిత్రాలు, శాకుంతలం చిత్రాల ద్వారా ప్రతిభావంతుడిగా గుర్తింపును సంపాదించుకున్నాడు యువ హీరో యష్ పూరి. ఆయన తాజా చిత్రం 'హ్యాపీ ఎండింగ్'. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 2న విడుదలకానుంది. ఈ సందర్భంగా యష్ పూరి పాత్రికేయులతో మాట్లాడుతూ 'మన పురాణాల్లోని శాపాలు అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించాం. నేటితరం యువకుడు శాపం బారిన పడితే అతని పరిస్థితి ఏమిటనే అంశాన్ని వినోదాత్మకంగా చూపించాం. సినిమాలో నా పాత్ర పేరు హర్ష్. శాపాల వల్ల తను ఇబ్బందిపడుతూ ప్రేక్షకుల్ని నవ్విస్తాడు. చివరి 15 నిమిషాలు మాత్రం భావోద్వేగభరితంగా అనిపిస్తాయి' అన్నారు.



# రొమాంటిక్ సాంగ్ వింటూ

'ప్రేమమ్' సినిమాతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టిన మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. అందానికి తోడు అద్భుత నటన, ఆకట్టుకునే అభినయం, ఆశ్చర్యచకితులను చేసే హావభావాలు పలికించడంలో తనకు తానే సాటి ఈ భామ. తనకు ఇచ్చిన పాత్రల్లో ఒదిగిపోతూ తెలుగు, తమిళ, మలయాళ ప్రేక్షకులకు దగ్గరైందీ అమ్మడు. ప్రధానంగా మలయాళం, తెలుగు చిత్రాలపై దృష్టి సారిస్తుంటుంది. మూడేళ్ల తర్వాత తమిళంలో ఆమె నటించిన తన మూడో సినిమా 'సైరెన్'. ఈ చిత్రంలో జయం రవి, కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, ఆంటోనీ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు చెందిన ఫస్ట్ సింగిల్ జనవరి 29న విడుదలైంది. 'నేట్రు వరై'.. అంటూ సాగే ఈ రొమాంటిక్ సాంగ్ లిరిక్స్ సగటు ప్రేక్షకుల మదిని తట్టిరేపుతున్నాయి. తమరై సాహిత్యం అందించగా, సిధ్ శ్రీరాం ఆలపించారు. ఈ 'నేట్రు వరై' గీతాన్ని జోడిస్తూ పెళ్లికూతురు గెటప్‌లో ఉన్న ఫొటోలను ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు అనుపమ పరమేశ్వరన్. "పెళ్లికూతురుగా 'నేట్రు వరై' వింటూ కొంచెం ఉత్సాహంగా ఉన్నప్పుడు" అనే క్యాప్షన్‌తో ఉన్న ఆ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# శేఖర్ కమ్ముల కొత్త చిత్రం

హృద్యమైన ప్రేమకథలతో పాటు సామాజిక సమస్యలను ఇతివృత్తాలుగా తీసుకొని సినిమాలు తీస్తూ సెన్సిబుల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్నారు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం ఆయన అగ్ర హీరోలు నాగార్జున, ధనుష్‌లతో భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. శ్రీవెంకటేశ్వర సినిమాస్, అమిగోస్ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తాజాగా శ్రీవెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌లో శేఖర్ కమ్ముల మరో చిత్రాన్ని చేయబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్స్ పనులు జరుగుతున్నాయని, భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తామని నిర్మాణ సంస్థ ప్రకటించింది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు, దర్శకత్వం: శేఖర్ కమ్ముల.



# ఘనంగా సర్పంచ్‌కు పాలకమండలి సభ్యులకు వీడుకోలు

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రైతువేదిక లో సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి 5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా ఘనంగా సన్మానానించడం జరిగింది. మరియు గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సంగీతాశ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగింది. సర్పంచ్ పదవిని ఒకభాద్యత గా నిర్వహించి గ్రామాని సస్యశ్యామలం చేశానని సర్పంచ్ పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదని సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, ఉప్ప సర్పంచ్ అజిజ్, సింగిల్ విండో వైస్ చైర్మన్





కున రవి,వార్డు సభ్యులు యదయ్య,శ్రీను,విజయ్ కుమార్, శ్రీరామ్,పెంటయ్య గౌడ్, జంగయ య్య,అంజిరె డ్డి,రాజు,కార్యదర్శి శరత్ కుమార్,వివిధ గ్రామాల సర్పంచ్ లు లింగమ్మ దశరథ్ నాయక్, చంద్రయ్య,జోలం జయ్యమ్మ వెంకట య్య ,విజయ్



కుమార్ రెడ్డి,ఈశ్వర్ నాయక్,రాములు,హైమావతి రామస్వామి, గ్రామ కో ఆప్షన్ లు వెంకట్ రెడ్డి,బుచ్చయ్య,గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు. నరేందర్ గౌడ్,నాయకులు ,ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, అధికారులు, ఉపాధ్యా యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల మండల స్థాయి ముఖ్య నాయకులతో రివ్యూ మీటింగ్లో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలకు,నాయకులు సమిష్టి కృషితో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసామని, రాయపర్తి మండలలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రధాన సమస్యలను గుర్తించి తమకు తెలియజేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరం సమిష్టిగా పని చేయాలన్నారు. ఏ ఒక్కరు కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హునికి ఆరు గ్యారెంటీలు అందేలా ప్రతి కార్యకర్త ఒక వాలెంటరిలా పనిచేయాలన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే కాబట్టి, గ్రామాలను అభివృద్ధి పదంలో ముందు ఉంచాలన్నారు. నిరుద్యోగాన్ని తరిమికొట్టడమే ప్రధాన లక్ష్యంగా, తమ సొంత నిధులతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారుపాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ తమ మీద ఉన్న నమ్మకంతో గెలిపించాలని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హెూమ్యా నాయక్ మాచర్ల ప్రభాకర్ విక్రం రెడ్డి కృష్ణారెడ్డి బండి రాజేంద్రప్రసాద్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ని కలిసిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి సీఎం,గజ్వేల్ ఎమ్మెల్యే గా కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేటమండలంలోని కొన్నె గ్రామంలో వైకుంఠ ధామం, ఓఎచ్ ఎస్ ఆర్ వాటర్ ట్యాంక్, అంతర్గత సీసీ రోడ్ లను గురువారం సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, ఉప సర్పంచ్ వంచ వెంకట్ రెడ్డి, వార్డ్ సభ్యులు కుందారపు దశరథ,పసుల ఎల్లమ్మ,జవ్వాజి నరసింహులు. తాతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులను సర్పంచ్ శాలువాలతో సత్కారించారు. అయిదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని, సహకరించిన ప్రతిఒక్కరికి సర్పంచ్ వెంకట్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడు ప్రజల కోసమే గ్రామ అభివృద్ధి కోసమే గ్రామ సర్పంచిగా సేవలు అందించడంతో సర్పంచును పలువురు అభినందించారు.

## రాళ్లబాయి తండ పాఠశాలకు పదివేల116ల విరాళం...! దాత కోడూరు శివకుమార్ గౌడ్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ,కొన్నె గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త, కోడూరి శివకుమార్ మరోసారి సామాజికవేత్తగా మరో ముందడుగు వేస్తూ ప్రభుత్వ పాఠశాలకు నూతన బెంచ్ ల కోసం పదివేల116 రూపాయలు విరాళం అందజేశారు. జనగామ జిల్లా నర్మెట మండలం రాల్లభాయ్ తండా బొమ్మ పూర్ విలేజ్ ఎంపీపీ ఎస్ పాఠశాలకు పదివేల 116 రూపాయలు విరాళంగా కోడూరు శివకుమార్ గౌడ్ అందజేశారు. డీఈవో రాము అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి సత్యనారాయణ సార్ మరియు ఎంపీపీ జడ్పిటిసి సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ సమావేశ మందిరంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కుడా జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, తదితర పథకాల కింద కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి పనులు, వచ్చే వర్షాకాలంలో ముంపు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. వచ్చే వర్షాకాలంలో నగరాన్ని ముంపు నుండి నివారించేందుకు అవసరమైన అన్ని ముందస్తూ జాగ్రత్తలు తీసుకొంటు అత్యవసర పనులను తక్షణమే ప్రతిపాదించాలని అన్నారు. నగర సుందరికరణలో భాగంగా కొత్తగా ప్రతిపాదించి టెండర్ పూర్తయిన కాజిపేట, పబ్లిక్ గార్డెన్, లేబర్ అడ్డ,టిటి డి, శాయంపేట్ జంక్షన్ పనులను వెంటనే ప్రారంభించాలని



అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి మాడవీధుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిపాదించిన పనులకు టెండర్ ప్రక్రియ త్వరలో పూర్తి చేసి పనులు చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, భీమ్రావు సెక్రటరీ మురళి, జిడబ్ల్యూఎంసీ ఈఈ లు రాజయ్య, సంజయ్ కుమార్, డీఈ లు రవి కుమార్, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలి... !

### – జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా గ్రంథాలయ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. మోటివేషన్ తరగతులను నిర్వహిస్తామన్నారు. అదే విధంగా విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా కుర్చీలు, రైటింగ్ ప్యాడ్లను అందిస్తామన్నారు. అలాగే విద్యార్థులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూరుస్తామని తెలిపారు. అంతకుముందు కార్యాలయంలోని దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం. సుధీర్, తదితరులు పాల్గొన్నారు.





## గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల కృషి అమోఘం

### మాజీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**అక్షిత న్యూస్ రాయపర్తి**

ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువ లేనిదని రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. మాజీ సిఎం కేసీఆర్ గ నాయకత్వంలో గ్రామాల్లో అనేక పథకాలు అమలు పరిచి దేశంలో ఏ రాష్ట్రానికి రానన్ని అవార్డులు తెలంగాణ కు రావడం గత ప్రభుత్వ పనితీరుకు, సర్పంచులు చేసిన కృషి అని ఆయన అన్నారు. గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులో, నర్సరీలు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. నిస్వార్థంతో సేవలందించిన ప్రజాప్రతినిధులుగా సర్పంచులు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. నేను పంచాయతీరాజ్ శాఖ కి మంత్రి గా గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం, అనేక అవార్డులు నా శాఖకు దేశ స్థాయిలో రావడం నాకూ చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

## బల్దియాచే నిర్మాణాల తొలగింపు నిర్ణయాన్ని సమర్ధిస్తూ, షాపింగ్ మాల్ సీజ్ ఆర్డర్ ను తొలగించడానికి నిరాకరించిన న్యాయస్థానం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా ద్వారా వర్ణం షాపింగ్ మాల్ ఆక్రమణల కూల్చివేతలు సరైనదేనని సమర్ధిస్తూ, షాపింగ్ మాల్ సీజ్ ఆర్డర్ ను తొలగించడానికి న్యాయస్థానం నిరాకరించింది. ఇటీవల స్టిల్ట్ ప్లస్ 3 ఫోర్ అనుమతులు పొంది మంజూరైన ప్లాన్ కు విరుద్ధంగా స్టిల్ట్ కు గోడలు, అదనంగా సెల్లార్ నిర్మించినందుకు ఆక్రమణలు చేసిన వర్ణం షాపింగ్ మాల్ నిర్మాణాలను బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించి, సీజ్ చేసిన నేపద్యం లో ఇట్టి అంశం పై స్టే విధించాలని కోరుతూ సదరు షాపింగ్ మాల్ యాజమాన్యం హై కోర్టు ను ఆశ్రయించగా అందుకు కోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరిస్తూ బల్దియా కూల్చివేతలు సమంజసమే అని పేర్కొంటు కేసును డిస్మిస్ చేసింది. కూల్చివేతలు సరికాదని కోరుతూ వర్ణం షాపింగ్ మాల్ యజమాని, లీజ్ తీసుకున్న వ్యక్తులు పిటిషన్లు దాఖలు చేయగా బల్దియా తరపున అడ్వకేట్ జనరల్ ఆఫ్ స్టేట్ వాదనలు వినిపిస్తూ నిర్మాణ క్రమంలో స్టిల్ట్ ప్లస్ 3 ఫోర్ అనుమతులు పొంది ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపట్టి, ఆకుపెన్సీ సర్టిఫికెట్ పొందకుండా భవనం వినియోగించుకొన్నారని పేర్కొనగా, ఇట్టి వాదనలతో ఏకీభవించిన హై కోర్టు సదరు యాజమాన్యాలు సమర్పించిన పిటిషన్లను తప్పు పట్టిన హైకోర్టు నిర్మించే క్రమంలో అనుమతి పొందిన ప్లాన్ ను విరుద్ధంగా నిర్మాణాలు చేశారని ధృవీకరించి కేసును తిరస్కరిస్తుయధా తద స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని హై కోర్ట్ ఉత్తర్వుల్లో పేర్కొంది.తదుపరి చర్య కు సెక్షన్ 252 ప్రకారంఆర్ డి ఎం ఏ కు అపిల్ చేసుకోవాలని హై కోర్ట్ సూచించింది.



# సార్వత్రిక సమ్మెనోటీసు అందించిన ఆశవర్కర్లు

**వేములపల్లి, అక్షితప్రతినిధి :**

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేకవిధానాలకువ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని గురువారం ఆశ వర్కర్లు మండలకేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ సుచరిత కు సమ్మెనోటీసు అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లానాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశ వర్కర్లతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస వేతన చట్టంప్రకారం నెలకు రూ 26 వేలుఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత, ప్రమాదబీమా సౌకర్యం కల్పించి కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి కార్మిక వ్యతిరేకచట్టాలను రద్దుచేసి,కనీస వేతన చట్టం ప్రకారం రూ.26 వేల వేతనంఅందించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ కోడిరెక్క వెంకన్న నాయకులు వడ్డేగాని సైదులు ఆశవర్కర్లు పుట్టల విఘ్నేశ్వరి,రాధిక, లక్ష్మి ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.





Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకి టీడీపి కృషి మరువ లేనిది



వార్త 8లో



www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
## తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 2 ఫిబ్రవరి 2024 పేజీలు : 8



## పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసుకోవాలి... తీన్మార్ మల్లన్న

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి గాని నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్ట భద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచైనా పోటి చేస్తానని కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అన్నారు. గురు వారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ దేశప్రజలను నమ్ముకుని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఉన్నా రని, మోడీ ఐటి, సిబిఐ, ఈడిలను నమ్ముకుని ఎన్నికల్లోకి పోతున్నారని, మోడీ ఇండియా కూటమిలో అలజడి సృష్టించి,...మిగతా 2లో

# అధిష్టానం ఆదేశిస్తే... పోటీకి సై



**తీన్మార్ మల్లన్న**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి గాని నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్ట భద్రుల శాసనమండలి నియోజకవర్గం నుంచైనా పోటి చేస్తానని కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ...మిగతా 2లో

## 16న దేశవ్యాప్త సమ్మె

2లో





## మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

వార్త 8లో



## తెలంగాణా రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ నౌక గద్దర్‌కు ఘన నివాళి....

వార్త 8లో

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం...శుభాకాంక్షలు తెలిపిన పల్లా రాజేశ్వర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వ కుంట్ల చంద్రశేఖర రావు. ఈ సందర్భంగా జనగా మ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ గారిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశా రు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో అనధికార నిర్మాణాల తొలగింపు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బల్దియా పరిధిలోని హన్మకొండ రెడ్డికాలని లో అనధికారికంగా నిర్మించిన ఏసీ షెడ్, కాంపౌండ్ వాల్‌ను బల్దియా పట్టణ ప్రణాళిక అధికారులచే గురువారం తొలగించారు. అనధికారికంగా స్థలాలను అక్రమించుకుని నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోని, క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏసీపి ఖలీల్, పట్టణ ప్రణాళిక అధికారులు, పోలీసు అధికారులు,. డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

వార్త 8లో

# ఏకంగా 15 బైకులు చోరీ.. దొంగ కటకటాల పాలు

ఘరానా బైకుల దొంగ అరెస్ట్

కోదాడ, హుజూర్నగర్ డివిజన్లో 15 బైకులు చోరీ

బైకుల విలువ 10 లక్షలు

భార్య వదిలేసి వెళ్లడంతో బైకుల దొంగగా మారిన గండు ఆంజనేయులు

నేరస్తుని వివరాలను వెల్లడించిన డిఎస్పి ప్రకాష్

కోదాడ అక్షిత ప్రతినిధి





కోదాడ హుజూర్నగర్ డివిజన్లో గత రెండేళ్లుగా బైకులు దొంగతనం చేస్తున్న ఘరానా నేరస్తుడిని వివరాలను గురువారం కోదాడ డిఎస్పి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గరిడేపల్లి మండలం రంగాపురం కు చెందిన గండు ఆంజనేయులుకు భార్య వదిలేసి వెళ్లడంతో జులాయి గా తిరుగుతూ బైకుల దొంగతనాలకు అలవాటు పడ్డాడని చెప్పారు ఈ క్రమంలో గత రెండేళ్లుగా రెండుసంవత్సరముల నుండి కోదాడ పట్టణ పరిదిలో 09 మోటార్ సైకిళ్ళు, మునగాల పోలీసు స్టేషన్ పరిధిలో 01,నడిగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో 01, అనంతగిరి పోలీసు స్టేషన్ పరిధిలో 02, హుజూర్నగర్ పోలీసు స్టేషన్ పరిదిలో 02, మొత్తం 15 మోటార్ సైకిళ్ళను చోరీ చేసినట్లు వెల్లడించారు. వీటి విలువ 10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. గండు ఆంజనేయులు సూర్యాపేట రోడ్ ఎస్ఎస్ వైన్స్ షాపు ముందు దొంగిలించిన పల్సర్ మోటార్ సైకిల్ పై కోదాడకు వచ్చిరంగా థియేటర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో అక్కడే వాహనాలు తనిఖీ చేయుచున్న కోదాడ పట్టణ ఎస్ ఐ రామాంజనేయులు సిబ్బంది పట్టుబడి చేసారని తెలిపారు. నిందితుని పై కేసు నమోదుచేసి కోర్టు కు రిమాండ్ చేశామన్నారు. ఘరానా నేరస్థుడి ని పట్టుకున్న కోదాడ పట్టణ సీఐ రాము, పట్టణ ఎస్ఐరామాంజనేయులు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాసు, కానిస్టేబుల్స్ యల్లారెడ్డి, సతీష్లను ఆయన అభినందించారు.

# పది సంవత్సరాలుగా గ్రామానికి కృషి చేశాను... !

సర్పంచ్ శివరాత్రి కవిత రాజనర్స్....!!





జనగామ, అక్షిత ప్రతినిధి:

పది సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి కృషి చేశాననీ సర్పంచులు శివరాత్రి కవిత రాజనర్సు, మీస ఆయిలు మల్లులు అన్నారు. న్నపేట మండలంలోని,బండ నాగరం పాలకవర్గానికి, సర్పంచ్ శివరాత్రి కవిత రాజనర్సయ్య ,ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం గౌడ్, వార్డు సభ్యులకు మరియు సెక్రెటరీ భరత్ కిషోర్ విద్యుత్,లైన్మెన్, నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు,లక్ష్మయ్య ,అంగన్వాడి రజిత, ఏఎన్ఎం ప్రణీత, ఆశ వర్కర్ అనిత వివో బాల లక్ష్మి, సి ఎలు ప్రసన్న సుష్మ ని, శాలువాలు కప్పి సన్మానించారు.ఎమ్మెల్యే స్పెషల్ గ్రాండ్, ఐదు లక్షల రూపాయలు, ఎంపీపీ నిధుల కింద ఐదు లక్షలు అండర్ డ్రైనేజ్ పనుల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంజూరు అయ్యాయి అని తెలిపారు . అనంతరం,మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, 10 సంవత్సరాలలో ఒకసారి ఎంపిటిసిగా మరోసారి సర్పంచ్ గా నాకు రాజకీయంగా అవకాశం కల్పించినందుకు, గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, రాబోయే రోజుల్లో కూడా ప్రజాసేవలో ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు,బోన కొల్లూరు గ్రామ సర్పంచ్, పాలకవర్గానికి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణంరాజు, కొప్పురపు శ్రీనివాస్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, పల్లపు రామకృష్ణ, ఎల్లా చంద్రారెడ్డి, మానేపల్లి బలరాం, రాపెల్లి చక్రపాణి,జంగిలి స్వామి మనే పల్లి రమేష్ గూడెంలో ప్రభాకర్ రాపల్లి జనార్ధన్ ఎర్రం భాస్కర్ , పాల్గొన్నారు.

# సర్పంచ్ల ద్వారానే గ్రామాల అభివృద్ధికి సాధ్యం

## -జిల్లా జెడ్పి చైర్మన్ వేలేటి రోజా శర్మ



చేర్యాల,ఫిబ్రవరి 01 అక్షిత ప్రతినిధి:

గ్రామాల అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ల ద్వారానే అభివృద్ధికి సాధ్యమని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్మన్ వేలేటి రోజా శర్మ అన్నారు.చేర్యాల మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ లో స్థానిక మండల ఎంపీపీ ఉల్లంపల్లి కర్ణాకర్ అధ్యక్షతన పదవీ విరమణ అయిన మండలంలోని గ్రామ సర్పంచుల వీడ్కోలు సమావేశం సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా జెడ్పి రోజా శర్మ హాజరై మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ ద్వారానే సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ, ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిందని అన్నారు. అంతేకాకుండా గ్రామ సర్పంచులు గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ప్రజల హాజర అభిమానాలు పొందాలని తెలిపారు. రేపటినుండి గ్రామాల్లో సర్పంచుల పదవీ లేదని ఆలోచన చేయకుండా ప్రజాసేవలో ఉండాలని కోరారు. అంతకుముందు మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో తమ హయాంలో పూర్తయిన వివిధ భవనాలు నేటికీ ప్రారంభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని వెంటనే ప్రారంభించాలని మాజీ సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జోగిని పల్లి రాజేశ్వర్ రావు, ఇంచార్జి ఎంపిడివో ఎండీ. మహబూబ్ అలీ,పీఏసీఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, ఏఎం సీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు గూడూరు బాలరాజు, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పి ఎల్లారెడ్డి, మరియు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఆయా శాఖలకు చెందిన చెందిన పాల్గొన్నారు.



# ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుంది,మీ వెంటా ఉంటా మీ అడుగులో అడుగై నడుస్తా..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి... గురువారము రోజు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ బాగ అంబిర కాలనీలో పర్యటించి స్థానికంగా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు తెలిపారు,ప్రజలు ప్రభుత్వం మధ్య సమస్యలను తీర్చే వారధిగా నిలుస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి,రఘునందన్ రెడ్డి,వీరేందర్ గౌడ్, కూన సత్యం గౌడ్,వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ



కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి యాదగిరి, విద్యా కల్పన ఏకాంత్ గౌడ్,శాంతినగర్ అధ్యక్షుడు మురళి,సీనియర్ నాయకులు గుండడి యాదన్న, ప్రవీణ్, మహేందర్, దుర్గారాణి, వెంక,స్వామి సాగర్, మూకయ్య, రాఘవులు,షేక్ హయత్,పరశురాములు, రమేష్, యాకయ్, యూసుఫ్, మహిళలు లక్ష్మి,ప్రావీణా, శ్రావణి, స్వప్న, అశోక్, శ్యాం, దుర్గాప్రసాద్, విష్ణు, రాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యమ కాలం నుంచి పోరాడాను

### - ఎంపీగా అవకాశం ఇవ్వాలి

### - కాంగ్రెస్ నాయకుడు డా. శంకర్ నాయక్



**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

2014లో తెలంగాణ ఉద్యమంలో కోదండరాం తో పాటు పోరాడనని, ఆదివాసీలతో పాటుగా బంజారలకు కూడా సమన్యాయం చేయాలని మానుకోట నుంచి ఎంపీ టికెట్ తనకు కేటాయించాలని కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు డా. శంకర్ నాయక్ కోరారు. గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ఉద్యమ సమయంలో తన శ్రమకు ఫలితంగా 2014 టీఆర్ఎస్ నుంచి పినపాక టికెట్ ఇచ్చారని, ఆ సమయంలో ఓడినా అనంతరం కేసీఆర్ ఆగడాలు చూసి తట్టుకోలేక ప్రశ్నించానన్నారు. 2017లో కాంగ్రెస్ లో చేరి సమస్యలు, అవినీతిపై పోరాడానన్నారు. గత సింగరేణి నుంచి ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ లో2012లో కార్మిక నాయకుడిగా పని చేశానని, గత ఎన్నికల్లో మంత్రి పొంగులేటి పిలుపుమేరకు సింగరేణి గెలుపునకు కృషి చేశానన్నారు. తనకు అవకాశమివ్వాలని కోరారు. ఆయన వెంటఐఎన్టీయూసీ నాయకుడు వాజిద్ ఉన్నారు.

# దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### - క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి

### -నాంపల్లిఎస్సై లచ్చిరెడ్డి

### -మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే లక్ష్యం

### - దీవెన ఫౌండేషన్ చైర్మన్ ఋషిపాక వెంకటయ్య



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని చిట్టెంపాడు గ్రామంలో దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటును స్థానిక ఎస్ ఐ లచ్చిరెడ్డి, దీవెన ఫౌండేషన్ చైర్మన్ ఋషిపాక వెంకటయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసికంగా శారీరకంగా ధ్రుడ పడుతారని మేధాశక్తి పెంచుతుందని మట్టిలో మాణిక్యాలను గుర్తించి టోర్నమెంటుకు సహకరించిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ ను అభినందిస్తున్నాను ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో చేయాలని కోరుతున్నాను అనంతరం దీవెన ఫౌండేషన్ చైర్మన్ ఋషిపాక వెంకటయ్య మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికితీసే ప్రయత్నంలో భాగంగా ఇక్కడ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ క్రీడా పోటీలను క్రీడాకారుల ఆసక్తిగా పాల్గొని రాజకీయ ప్రమేయం లేకుండా ఈ పోటీలను విజయవంతం చేయాలని ఇంకా మునుముందు మరెన్నో కార్యక్రమాలు చేపడతామని దీవెన ఫౌండేషన్ తరపున తెలియజేస్తున్నాం ఈ క్రీడా పోటీలను విజయవంతంగా జరిగే విధంగా చూడాలని ఆర్గనైజర్లకు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో కోరే సాయిరాం, పల్లెటి వినోద్ కుమార్, పానగంటి మహేష్ గౌడ్, ప్రవీణ్, కళ్యాణ్, కొండల్, అంబేద్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెంలో పేద కుటుంబంలో మెరిసిన అనిముత్యం గోపాలదాసు కవిత



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం అయిన గోపాలదాసు వెంకటేశ్వర్లు ప్రమీల అను నిరుపేద దంపతులకు ముగ్గురు కూతుళ్ళ సంతానం కలరు.వీరిలో పెద్ద కూతురు అయినటువంటి కవితను తన తల్లి తండ్రులు ఎంతో కాయ కష్టం చేస్తూ ఇంటికి పెద్ద కూతురు అయినటువంటి కవితను తన తండ్రి గోపాలదాసు వెంకటేశ్వర్లు గ్రామంలో కాయ కష్టం చేస్తూ తన ముగ్గురు ఆడపిల్లలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. వారు తన పెద్ద కూతురు అయినటువంటి గోపాలదాసు కవితని బీఎస్సీ నర్సింగ్ చదివించగా తన ప్రతిభతో ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం సంపాదించింది తాము పేద రికాన్ని అనుభవించం కాబట్టి తాము పేద ఇంటి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి అనే భావనతో అదే కీతవారిగూడెం గ్రామానికి చెందిన గోపాలదాసు కవితని ని వివాహం చేసుకోవడం జరిగింది. తదుపరి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇటీవల విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో గోపాలదాసు అలియాస్ బండారు కవిత నర్సింగ్ ఉద్యోగం సాధించింది. దీనితో కీతవారిగూడెం గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, బండారు కవిత తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బండారు కవితను మెచ్చుకొని శు భాకాంక్షలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రశాంత్ నగర్ లో అనుమతి లేని అక్రమ షెడ్ ల రాత్రికి రాత్రే నిర్మాణం తెల్లారి సరికే సున్నం..

**శేరిలింగంపల్లిఅక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో కోర్టు వివాదాస్పద లే అవుట్ లో ప్లాట్ల యజమానులు చిరు వ్యాపారుల ముందుంచి ప్రశాంతంగా పని చక్కబెడుతున్న ప్రజా ప్రతినిధి ప్రశాంత్ నగర్ లే అవుట్ లో ఉన్న ప్లాట్లలో ప్రభుత్వము నుండి ఎటువంటి నిర్మాణ అనుమతులు లేకపోవడం వల్ల ప్లాట్ల యజమానులు సరికొత్త పంథాలో చిరు వ్యాపారులకే నాలుగు అయిదు సంవత్సరాల లీజు పేరుతో రేకుల షెడ్డు లు నిర్మించి దానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, కొందరు ఆశావాద మీడియా ప్రతినిధుల అండదండలతో షెడ్ లు రాత్రికి రాత్రే నిర్మించి సున్నాలు వేసి త్వరత్వరగా ప్రారంభోత్సవాలు చేసున్న విషయం గమనార్హం ఇటీవలే విశ్వనాథ గార్డెన్ నుండి మక్త వెళ్ళే మెయిన్ రోడ్ లో కోర్టు స్టేటస్ కో ఉన్న భూములలో రెవెన్యూ అధికారుల అండదండలతో కమర్షియల్ షెడ్ నిర్మించడం విశేషం దీనివెనుక రాజకీయ నాయకుల హస్తం ఉండడంతో స్థానిక అధికారులు అమ్యమ్య లకి అలవాటు పడి చర్యలూ తీసుకోలేదు అందుకు ఆర్డీవో కి ఫిర్యాధు చెసినందున తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్ కి ఘనంగా వీడ్కోలు సన్మానం.

**చిన్నకోడూర్, ఫిబ్రవరి 1, అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్లకు వీడ్కోలు సమావేశం గురువారం ఘనంగా నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కవిత మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల కాలములో గ్రామానికి మరపురాని సేవలు అందించారు అని కొనియాడారు, మళ్లీ వారు ఉన్నత పదవులలో ఉండాలని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు, ఈ రోజు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారి చేతుల మీదుగా సర్పంచ్ ఉపసర్పంచ్ లను సన్మానించారు, ఈ కార్యక్రమంలో కారోభారీ నారాయణ సింగ్,సఫాయి కార్మికులు, దేవయ్య, మల్లయ్య, రత్నయ్య,నర్సింలు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# విఆర్ఎల వారసులను నియమించాలని తహసీల్దార్ కు వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విఆర్ఎల వారసులను నియమించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబుకు గురువారం విఆర్ఎలు వినతిపత్రం సమర్పించారు. జిఓ నెంబర్ 81, 85, 95 ప్రకారం 3,797 రెగ్యులర్ చేస్తూ జారీ చేశారని, 61సంవత్సరాలు నిండిన విఆర్ఎల వారసులను విద్యార్హతలను బట్టి జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, అటెండర్లుగా నియమించాలని కోరారు. 40 నుండి 45సంవత్సరాలు పని చేశామని ఇక చేయలేమని తమ వారసులను నియమించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఏలు ఎం. నాగరాజు, యాకుబు, బి. విజయలక్ష్మి, జగపతిబాబు, నాగేశ్వర్రావు ఉన్నారు.



# కాళీమాత ఆలయంలో అమ్మ వారి సంప్రదాయక పద్ధతులలో నే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం .. కాళీమాత పూజారి సందీప్.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ బస్ డిపో దగ్గర ఉన్నా కాళీమాత ఆలయంలో పూజారి సందీప్ మాట్లాడుతూ మహిషా సుర మర్ధిని అమ్మవారీ ఆలయంలో సంప్రదాయక పద్ధతులలో మాత్రమే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని పూజారి సందీప్ తెలియజేశారు. ఇటీవల తౌట్ సంతోష్ రెడ్డి ఆలయంలో క్షుద్ర పూజలు నిర్వహిస్తూ ప్రజల నుండి మూఢ నమ్మకాల పేరుతో వారినుండి డబ్బులు గుంజుతున్నరని అభాండాలు వేసి మా పై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు అమ్మ వారి ఆలయంలో తరతరాలుగా అవలంబిస్తున్న పద్ధతుల లోనే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం తప్ప వారు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఆయన తెలిపారు. అమ్మ వారి సేవలో పాల్గొన్న భక్తుల పైన దుష్ప్రచారం చేస్తున్నారని బ్లాక్ మెయిల్ చేస్తూ ఇబ్బందులంకి గురి చేయడం సంతోష్ రెడ్డి లాంటి వారి వికృత చేష్టలను కాళీమాత చూసుకుంటుందని అయన అన్నారు. నిజా నిజాలు భక్తులకు తెలుసు అమ్మ వారి ప్రశిస్త్యం గురించి తెలిసిన భక్తులు ఇలాంటి వదంతులను నమ్మకుండా మా విశ్వాసాల ప్రకారం అమ్మ వారి కి సంప్రదాయ పద్ధతిల ప్రకారం బలి నై వేద్యం, శాఖ గా పెట్టే పద్ధతిలో మద్యం ఉంటుందే తప్ప ఇది ఒక వ్యక్తి ఇష్టానుసారం నడిచే తతంగం కాదు అని పాత్రికేయులు నిష్పక్షపాతంగా పరిశీలించి వార్తలు వ్రాయాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. మమ్మల్ని అప్రతిష్ట పాలు చెస్తే చట్ట ప్రకారం చర్యలూ కూడా తీసుకుంటామని ఈ సందర్భంగా ఆలయ పూజారి సందీప్ అన్నారు.

# గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

గ్రామీణ వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం పట్టణంలోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహాసభ పోస్టర్ ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు నిత్యం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిబ్రవరి 11న ఖమ్మంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభలో పాల్గొనేందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 21వ మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ దుంపల రవికుమార్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ చింతకాని మండల అధ్యక్షులు సుంకర కొండలరావు రూరల్ మండల అధ్యక్షుడు పిడియాల భాస్కర్ నాయకులు మిడిదొడ్డి వెంకటేశ్వర్లు పోతురాజు తిరుపతి ఎం వెంకటేశ్వర్లు ఉపేందర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పేరు మీద పబ్లిక్ గార్డెన్ లో అంతర్జాతీయ స్థాయి సాంస్కృతిక కళా కేంద్రం నిర్మించాలి...తల్లమళ్ళ హసేన్



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ప్రజా కళాకారులు తన జీవితాంతం పేదల హక్కుల కోసం పోరాటం చేసిన గద్దర్ గారి పేరున హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో గద్దర్ సాంస్కృతిక కళా కేంద్రం నిర్మించాలని ప్రముఖ న్యాయవాది మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమళ్ళ హసేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం రైతు బజారు వద్ద మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమళ్ళ హసేన్ ఆధ్వర్యంలో గద్దర్ జయంతి కార్యక్రమం జరిగిందిగద్దర్ చిత్రపటానికి పలువురు పూలమాల వేసి పుస్పాంజలి ఘటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిన్న గద్దర్ జన్మదినం అధికార పూర్వకంగా నిర్వహించడం అతని పేరు మీద కళాకారులకు జీవిత పురస్కార అవార్డు ప్రకటించడం హర్ష నీయమని తల్లమళ్ళహసేన్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారుఈ కార్యక్రమంలో %వీ\ూ% రాష్ట్ర నాయకులు బోడ శ్రీరాములు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే, న్యాయవాది ఏడిండ్ల అశోక్, వెంకటరత్నం, మాలమహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, తెలంగాణ విద్యార్థివేదిక రాష్ట్ర నాయకులు గుండాల సందీప్ యాదవ్, పంతం యాకయ్య, నాగ లక్ష్మి, గుండా రమేష్, %ూ%ూ% జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్, నామ నాగయ్య, దైద వెంకన్న %వీ\ూ% నాయకులు పుట్టల మల్లేష్, జ, ఎడ్ల కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5 న తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల 10 వ మహాసభ ని విజయవంతం చేయాలి

## –జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ హసన్ షేక్ జానీమియా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల మహాసభ ఫిబ్రవరి 5 న ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో జరగనుందని సభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ హసన్ జిల్లా కార్యదర్శి షేక్ జానీమియా పిలుపునిచ్చారు. గురువారం సంఘం కార్యాలయంలో సంఘం పదవ మహాసభ పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సభకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్ఎంపి పిఎంపి రాష్ట్ర నాయకులు షేక్ యాకూబ్ పాషా వరంగల్ మన్సూర్ అలీ నల్గొండ టీఎస్ సీపీడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ హుస్సేన్ ఖమ్మం నగరంలోని ప్రముఖ డాక్టర్లు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 5 న జరగనున్న పదవ మహాసభ సందర్భంగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కూడా ఉంటుందని తెలిపారు. సమావేశం సందర్భంగా గత సంవత్సరం ప్రగతి నివేదిక భవిష్యత్ కార్యాచరణ అంశాలపై చర్చించడంతో పాటు పలు తీర్మానాలు చేస్తామన్నారు. తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంక్షేమం ప్రధాన ధ్యేయంగా మనం సంఘటితంగా సమస్యల సాధన పై ఉద్యమిస్తూ ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దిన్ జిల్లా నాయకులు తూటికుంట్ల ఖాసీం ఇమామ్ ఇషాక్ సోందుమియా ఆశ చాంద్ పాషా హుస్సేన్ మియా నజీర్ మదార్ సాహెబ్ షరీఫ్ మన్సూర్ అలీ నబీ పాషా అహ్మద్ సైదా మహమ్మద్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



# నూతన సి ఐ ని సన్మానించిన బి ఎస్ పి నాయకులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

బహుజన్ సమాజ్ పార్టీ (బి ఎస్ పి )మండల పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించిన బి ఎస్ పి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

**నీటి సరఫరా, సానిటేషన్ స్థితి గతుల**

**క్షేత్ర స్థాయి పరిశీలన....**

**పారిశుధ్య సిబ్బంది గైర్హాజరు పై ఆగ్రహం....**

**విధులకు హాజరుకాని**

**పారిశుధ్య కార్మికుడి సస్పెండ్.**



**వరంగల్, అక్షిత బ్యూరో:**

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను హెచ్చరించారు. గురువారం నీటి సరఫరా, శానిటేషన్ తీరు పై కమీషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా బల్దియా పరిధి 37 వ డివిజన్ తూర్పు కోట లోని పెరుక వాడ,కొత్త గడ్డ ప్రాంతాల్లో నీటి సరఫరా విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పెరుకవాడ లో పర్యటించే క్రమం లో నీటి వృథాను గమనించిన కమీషనర్ అరికట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్త గడ్డ ప్రాంతం లో స్థానికుల నివాసాల్లో వెళ్లి నల్లా నీరు వస్తుందా ఎంత సమయం పాటు వస్తుంది నీటి ప్రెషర్ ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్ ఎత్తు పెంచడం వల్ల తమకు నీరు రావడం లేదని స్థానికులు ఫిర్యాదు చేసిన క్రమం లో చరవాణి ద్వారా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హన్మకొండ పరిధి ఉజిలి బేస్ రాళ్ల చెట్టు వద్ద శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన కమీషనర్ పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించారు. ఇట్టి నేపద్యం లో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడు విధులకు రావడం లేదని అధికారులు కమీషనర్ కు తెలియజేయగా విధుల నుండి వెంటనే తొలగించాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ విధులకు హాజరు కాని సిబ్బందిని ఉపేక్షించేది లేదని, విధులకు గైర్హాజరైతే విధుల నుంచి తొలగించాలని, తర్వాత వస్తే విధుల్లోకి తీసుకోకూడదని, ఉదయం 5 గం. లకే విధుల్లో ఉండాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. హాజరు పట్టి పరిశీలన క్రమం లో విధులకు గైర్హాజరైన పి హెచ్ వర్కర్ ను మందలిస్తు ఉద్యోగం అంటే తమాషా గా ఉందా?ఎంతోమంది ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్నారని,విదుల పట్ల నిర్లక్ష్యం కూడదని,ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బంది యూనిఫాం ధరించి విధులకు హాజరు కావాలని,లేకుంటే ఆ రోజు గైర్హాజరు గా (అబ్సెంట్),వేయాలని సూచించారు. పెగడపల్లి ఎక్స్ రోడ్ (డబ్బాలు)వద్ద పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కమీషనర్ పరిశీలించి, పారిశుధ్య రెగ్యులర్ సిబ్బంది బయో మెట్రిక్ ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఈ ఈ శ్రీనివాస్,డి ఈ రవికిరణ్,శానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్,నరేందర్, ఏ ఈ లు మోజామిల్, హబీబ్,శానిటరీ ఇన్స్పెక్టర్ లు నిరంజన్,ఉపేందర్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన సిపిఎం నాయకులు




**చేర్యాల,ఫిబ్రవరి 01 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పోలీస్ కార్యాలయానికి ఇటీవల విచ్చేసి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎల్ శ్రీను బాధ్యతలు చేపట్టిన సందర్భంగా,గురువారం చేర్యాల పోలీస్ కార్యాలయంలో సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన సిపిఎం నాయకులు. సిఐని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి,రాం సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో, కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపెల్లి సత్తి రెడ్డి,జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్, చేర్యాల పట్టణ శాఖ కార్యదర్శి ముస్త్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ నగర్ లో అనుమతి లేని అక్రమషేడ్ల రాత్రికి రాత్రే నిర్మాణం తెల్లారి సరికే సున్నం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో కోర్టు వివాదాస్పద లే అవుట్ లో ప్లాట్ల యజమానులు చిరు వ్యాపారుల ముందుంచి ప్రశాంతంగా పని చక్కబెడుతున్న ప్రజా ప్రతినిధి ప్రశాంత్ నగర్ లే అవుట్ లో ఉన్న ప్లాట్లలో ప్రభుత్వము నుండి ఎటువంటి నిర్మాణ అనుమతులు లేకపోవడం వల్ల ప్లాట్ల యజమానులు సరికొత్త పంథాలో చిరు వ్యాపారులకీ నాలుగు అయిదు సంవత్సరాల లీజు పేరుతో రేకుల షెడ్డు లు నిర్మించి దానికి స్తానిక ప్రజా ప్రతినిధులను, కొందరు ఆశావాద మీడియా ప్రతినిధుల అండదండలతో షెడ్ లు రాత్రికి రాత్రే నిర్మించి సున్నాలు వేసి త్వరత్వరగా ప్రారంభోత్సవాలు చేసున్న విషయం గమనార్హం ఇటీవలే విశ్వనాథ గార్డెన్ నుండి మక్త వెళ్ళే మెయిన్ రోడ్ లో కోర్టు స్టేటస్ కో ఉన్న భూములలో రెవెన్యూ అధికారుల అండదండలతో కమర్షియల్ షేడ్ నిర్మించడం విశేషం దీనివెనుక రాజకీయ నాయకుల హస్తం ఉండడంతో స్తానిక అధికారులు అమ్యమ్య లకి అలవాటు పడి చర్యలూ తీసుకోలేదు అందుకు ఆర్డీవో కీ ఫిర్యాధు చెసినందున తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# పెద్ద మునగాల ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలందరికి ధన్యవాధాలు-సర్పంచ్ పరికిపల్లి శ్రీను

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పెద్ద మునగాల ప్రజలకు ఐదేండ్లు సేవ చేసే అవకాశం భాగ్యం కల్పించిన గ్రామ ప్రజలందరికి సర్పంచ్ పరికపల్లి శ్రీను ధన్యవాధాలు తెలిపారు. నిన్న కొణిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం పంచాయితీ కార్యదర్శి బోడ రాము అధ్యక్షతన సర్పంచ్ ని సన్మానించారు. నిన్నటితో సర్పంచ్ పదవీకాలం ముగియటంతో గ్రామ ప్రజలు ఉద్యోగులు ఆశా వర్కర్లు అంగన్వాడీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరికిపల్లి శ్రీను మాట్లాడుతూ ఈ గ్రామానికి సేవ చేసుకునే భాగ్యాన్ని ఈ గ్రామ ప్రజలు అందించారని ఈ ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధి లో భాగంగా దాదాపు కొటిన్నర రూపాయలు సిసి రోడ్లు నిర్మించామని సీతారామ కళ్యాణ మండపం వైకుంఠధామం ప్రజా దవాఖాన వాటర్ ట్యాంక్ మినరల్ వాటర్ ప్లాంట్ ఫ్లవర్ గార్డెన్ పంచాయతీ ఆఫీస్ భవనం కంపోస్ట్ షెడ్ అన్ని రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందు ఉంచామని తెలిపారు. సహకరించిన వార్డ్ సభ్యులకు ఉప సర్పంచ్ గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలు పెద్ద మునగాల సర్పంచిగా పరికిపల్లి శ్రీను ని ఎన్నుకోవడం ఈ గ్రామ ప్రజల అదృష్టం. ఈ గ్రామానికి ఏంతో అభివృద్ధి చేశారని గ్రామంలో ఎవరికి కష్టం వచ్చిన నేనున్నాను అని వారికి సహాయం చేసేవారని భవిశ్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యధర్శి రాము ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య పారిశుద్ధ్య కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీలు గ్రామ దీపికలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సర్పంచులకు ఘన సన్మానం.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

## మహిళలకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి

## సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## దౌల్తాబాద్ మండల సమావేశంలో సునీతారెడ్డి మహేందర్ రెడ్డి



**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలో ని పదవీకాలం ముగిసిన సర్పంచులకు ఘనంగా సన్మానంమహిళలకు చట్ట సభల్లో రాజకీయపార్టీలు అవకాశం కల్పించాలని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదేళ్ల పాటు మహిళలు స్థానిక సంస్థల్లో ఏ పదవిలో ఉన్నా ఆ పదవికి వన్నె తెచ్చేలా పనిచేశారని కొనియాడారు. గతంలో జడ్పిటీసీలు, ఎంపీపీ లుగా పనిచేసిన వారు ఇప్పుడు ఎమ్మెల్యేలు, సీఎం అయ్యారని ఆడవాళ్లు కూడా చట్టాలు చేసే ఆ స్థాయికి ఎదగాలని కోరారు. ప్రజా సేవ చేయడానికి పదవులే అక్కర్లేదని అన్నారు. జిల్లా పరిషత్ నుంచి అన్ని మండలాలకు నిధులు కేటాయించి సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించామని అన్నారు. ఇప్పుడు గతంలో నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా అన్ని బాగు చేశారని ఇప్పుడు కొడంగల్ నుంచి సీఎం ఉన్నారు కాబట్టి మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

**సర్పంచులకు ఘన సన్మానం**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్పంచుల సన్మాన కార్యక్రమం లో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కష్టపడి పనిచేశారని కొనియాడారు. వారిసేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్, జడ్పిటీసీ మహిపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్,ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కేశవ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

**సునీతమ్మను కలిసిన నేతలు**

యాలాల, బంటారం, ధారూరు మండలాలకు చెందిన పలువురు నాయకులు హైదరాబాద్ లోని నివాసంలో సునీతారెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా క్యాలెండర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బంటారం జడ్పిటీసీ సంతోష్, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, అగ్గనూరు శాంతు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ను జిల్లా చేసి నాంపల్లిని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

## -గాదెపాక వేలాద్రి రెవిన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు గాదెపాక వేలాద్రి మాట్లాడుతూ ఇటీవల నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలను పునర్విభజన చేస్తామని దృష్టి సారించిన నేపథ్యంలో స్వాగతించతగ్గ విషయం గతంలో అసంబద్ధంగా జిల్లాలను విభజించడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురికావడం జరిగింది. దేవరకొండ ను జిల్లాగా ఏర్పాటు చేసి అందులో నాంపల్లి నీ రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు నాంపల్లి పట్టణ గ్రామ పంచాయతి వార్డు సభ్యులు గాదెపాక వెలాద్రి విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా నాంపల్లి మండలం పాత తాలూకా కేంద్రం గా 1982లో బాగారెడ్డి మంత్రిగా ఉన్నపుడు నాంపల్లి కేంద్రంగా నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చింతపల్లి మండలాలను కలిపి నాంపల్లి నీ తాలూకా కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఎందుకంటే నాంపల్లి చారిత్రకంగా పురాతనమైనది భౌగోళికంగా రాజకీయంగా అనుకూలమైనది నాలుగు మండలాలకు కేంద్రంగా ఉంది.మరియు అన్ని ప్రభుత్వ శాఖల సబ్ డివిజన్ గా ఉంది.కానీ దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన సమస్యలకు లోనవుతూ ఇబ్బందులకు పడుతున్నారు. గత సంవత్సరం రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. అంతేకాకుండా అప్పటి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కావున నూతన ప్రభుత్వం జిల్లాల పునర్విభజన మీద దృష్టి పెట్టింది కాబట్టి ఈ ప్రాంత వాసుల మనోభావాల్ని దృష్టిలో పెట్టుకొని దేవరకొండ ను జిల్లాగా చేసి చండూర్ లో కలిపిన నాంపల్లి నీ తిరిగి వేరుచేసి దేవరకొండ జిల్లాలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు.

# నియోజకవర్గంలోని పలు ప్రధానమైన సమస్యలపై జిల్లా కలెక్టర్ని కలిసిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**



ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యల మీద రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక వారి యొక్క కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వారిని కలిసిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి పలు అంశాలపై ప్రస్తావిస్తూ ముఖ్యంగా 118 జీ.ఓ.మీద ప్రొసీడింగ్ ఆర్డర్స్ సబ్ రిజిస్ట్రార్ మరియు ఏం.ఆర్.ఓ. వద్ద మిగిలిపోవడం జరిగిందని వాటిని అందరికి పంపిణీ చేయాలని కోరారు. అలాగే రోషన్ దౌల కాలనీ విషయం కూడా చాలా రోజులుగా పెండింగులో పెట్టడం జరిగింది అని గుర్తు చేశారు .అలాగే హయత్ నగర్ సర్వే నెంబర్ 255 అసైన్మెంట్ ల్యాండ్ విషయం కూడా చర్చకు రావడం జరిగింది.అలాగే మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 93/1 నందు ప్రభుత్వ భూమి దాదాపు రెండు ఎకరాల 20 గుంటలు ఉంటే ప్రస్తుతానికి 20 గుంటలు మాత్రమే చూపిస్తుంది అని తెలిపారు.కావున దానిమీద పూర్తి స్థాయి విచారణ జరిపించి రీసర్వే చేయాలని కోరారు.అలాగే సాహెబ్ నగర్ గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంకు సంబంధించి రెండు ఆకుపెన్సి రైట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. దేవాలయంకు 1997లో ఒక ఓఆర్సీ ఇవ్వడం జరిగింది .మరియు దేవాలయం పూజారికి 2005లో మరో ఓఆర్సీ ఇవ్వడం జరిగింది. కావున ఇందులో పూజారికి ఇచ్చిన ఓఆర్సీ కరెక్ట కదా అని విచారణ జరిపించాలని కోరారు. అలాగే గ్రీన్ పార్క్ కాలనీ ఎఫ్.టీ.ఎల్. విషయం గూర్చి చర్చకు రావడం జరిగింది. కావున శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే నందనవనం జెఎన్ఎన్ఆర్ఎం ఇండ్ల గురించి చర్చించారు. వారికి గతంలో డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. దానిలో బాగంగా కలెక్టర్ మాట్లాడుతూ సుధీర్ రెడ్డి అడిగిన సమస్యల మీద సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ ఆయా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పనుల మీద చర్చించినారు. వెంటనే వారు కోరిన ప్రతి అంశం మీద త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డీవోలు ఆనంతా రెడ్డి ,సూరజ్ కుమార్,హయత్ నగర్, సరూర్ నగర్ ఏం.ఆర్.ఓ.లు సునీత రెడ్డి,కృష్ణ మరియు పలువురు ఆర్.ఐ.లు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చాక్లెట్లు అమ్మే వారిపై కఠిన చర్యలు... సిఐ ఎల్ శ్రీను

చేర్యాల,ఫిబ్రవరి 01 అక్షిత ప్రతినిధి: చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాల కొమురవెల్లి మద్దూరు దుల్మిట మండలాలతో పాటు గ్రామాలలో కూడా గంజాయి మరియు గంజాయి తో తయారు చేసిన చాక్లెట్స్ అమ్ముతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినామని చేర్యాల సిఐ ఎల్ శ్రీను ప్రకటన ద్వారా తెలిపారు. బయట ప్రాంతాల నుండి తీసుకొని వచ్చి షాపుల తో పాటు, ఆయా కిరాణా షాపుల్లో కూడా అమ్ముతున్నట్లు సమాచారం ఉందని తెలిపారు.చేర్యాల సర్కిల్ పరిధిలో పనుల కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వలస కూలీలపై కూడా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.తల్లి తండ్రులు మరియు కాలేజ్, పాఠశాలల యజమానులు విద్యార్థుల ప్రవర్తన ను గమనించాలని తెలిపారు.గంజాయి మరియు గంజాయి తో తయారు చేసిన చాక్లెట్స్ సరఫరా చేసి అమ్మే వారి పై కూడా ప్రజల సహకారం తో కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.




# గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకం

**అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం 1**

రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. ఈమేరకు పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు కాగా గురువారం పంచాయతీల్లో సర్పంచుల పదవీకాలం ముగియగా రేపటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం కానుంది ఘట్కేసర్ మండల్ లో గ్రామాలలో అంకుషాపూర్ లో అరుణ రెడ్డి అవుషాపూర్ లో నీరజ గాంధీ చౌదారి గూడ లో పద్మజ రాణి ఎదులాబాద్ లో నంద కిషోర్ ఘనపూర్ లో సరిత కాచివని సింగారం లో దేవా సహాయం కొర్రెముల లో రాఘు నందన్ రెడ్డి మాదారం లో బలరామనాయక్ మరిపల్లి గూడ లో వినోద్ కుమార్ ప్రతాప్ సింగారం లో కిషో రామ్ వెంకటపూర్ లో సరిత ను నియమించారు...



# మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

**చేర్యాల,ఫిబ్రవరి 01 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మునిసిపాలిటీ కార్యాలయంలో గురువారం వాటర్ సప్లై, హరితహారం శానిటేషన్ వర్కర్లకు, పారిశుద్ధ కార్మికులకు దుస్తులు మరియు సబ్బులు నూనె పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి,వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, కౌన్సిలర్లు మంగోలి చంటి, ఆడెపు నరేందర్, సందుల సురేష్, పచ్చిమట్ల సతీష్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు అంజనీ దేవి, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ మరియు నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ నౌక గద్దర్‌కు ఘన నివాళి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఉద్యమ నౌక గద్దర్ కు తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘన నివాళి అర్పించారు. బుధవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో గద్దర్ జయంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీత, అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ జేబీ.రాజు, బీసీ కమీషన్ తెలంగాణా రాష్ట్ర మాజీ చైర్మన్ బి.ఎస్. రాములు, తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.అవిలయ్యలతో కలిసి సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణా రాష్ట్ర అంబెద్కర్ యువజన సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రేటర్ పాలమాకుల జితేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమ నౌక గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. గద్దర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, గద్దర్ స్మారకార్థం ఆయన సేవలు ప్రజలకు తెలిసేలా కార్యాచరణ చేపట్టాలని పాలమాకుల జితేందర్ డిమాండ్ చేశారు.

# పేద కుటుంబంలో మెరిసిన అనిముత్యాలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

పోనుగోడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం బాధావత్ సోమ్లా నాయక్, సోని దంపతులకు ముగ్గురు సంతానం కలరు. సోంలా తన స్వంత గ్రామం అయిన కాకార్వాయి నుంచి బతుకు దేరువు కోసం పోనుగోడు గ్రామానికి వలస వచ్చి జీతం చేసుకుంటూ కాయ కష్టం చేస్తూ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. వారు కుమారుడు శేఖర్ నాయక్ ని బీఎస్సీ నర్సింగ్ చదివించగా తన ప్రతిభతో ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్ గా నిలోఫర్ లో ఉద్యోగం సంపాదించారు.


GOVERNMENT OF TELANGANA
STAFF NURSE RECRUITMENT - 2024
ID CARD FOR SELECTED CANDIDATES
Name : KRUPA KETHAVATH
Male/Female : Female
Serial No : SRPT 163
District and Code : SRPT
Mobile No : 8340052715
Candidate Signature
Authorised by DM&HO Suryapet

తదనంతరం బదిలీపై సూర్యాపేట ఏరియా హాస్పటలో విధులు నిర్వహిస్తున్నారు. తాము పేద రికాన్ని అనుభవించం కాబట్టి తాము పేద ఇంటి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి అనే భావనతో త్రిపురారం కి చెందిన కృప ని వివాహం చేసుకోవడం జరిగింది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో కృప ఉద్యోగం సాధించింది. దీనితో పోనుగోడు గ్రామ ప్రజలు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకి టిడిపి కృషి మరువలేనిది

## -రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం టిడిపి శ్రేణులు నాయకులు నిద్ర పోకుండా పని చేశారని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఖమ్మం జిల్లా టీడీపీ కార్యాలయంకు వెళ్లి ఆత్మీయ సమావేశంలో పొంగులేటి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలని రాజకీయంగా తెలుగుదేశం పార్టీకి ఏమీ లాభం లేకపోయినా ప్రజల అభీష్టం మేరకు మాకు మద్దతు తెలిపారు.రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు పూర్తి మద్దతు తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాల్లో ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదమర్చి నిద్రపోయారేమో కానీ తెలుగు తమ్ముళ్లు మాత్రం ఎక్కడా నిద్రపోలేదన్నారు.జాతీయ నాయకులు పెద్దలు నారా చంద్రబాబు నాయుడు కు లోకేష్ బాబు కు తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు తెలుగు తమ్ముళ్లకు నా తరఫున కాంగ్రెస్ పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాదం ఉపాధ్యక్షులు పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు క్యాంప్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చావా శివరామక్రిష్ణ టిడిపి ఖమ్మం ఇంచార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు గుత్తా సీతయ్య ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావుఖమ్మం నగర నాయకులు వడ్డెం విజయ్ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు మహిళా అధికార ప్రతినిధి రాజరాజేశ్వరి ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గ నాలుగు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు నల్లమాస మల్లయ్య శ్రీనివాస్ గౌడ్ కొప్పుల నాగేశ్వరరావు రెడ్డి నామా ప్రసాద్ ఇస్లావత్ ప్రసాద్ పద్మనాబుల నారాయణరావు పాలడుగు క్రిష్ణ ప్రసాద్ చావా రామారావు బొల్లికొండ హనుమంతు కర్ణాటి అశ్వనీకుమార్ చావా అజయ్ నల్లమోతు సత్యనారాయణ దొడ్డా క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు అనంత చారి ఆధ్వర్యంలో ప్రముఖ కవి అభినవ పోతన డాక్టర్ కూరెళ్ళ విట్టలాచార్యకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా తన సొంత గ్రామమైన సాయి సాహితీ కుటీరం వెల్లంకిలో ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయంలో రామన్నపేట మండల విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూల దండలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీలు ఆకవరం మధుబాబు,కన్నెకంటి వెంకటేశ్వరాచారి గార్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు ప్రకటించడం విశ్వబ్రాహ్మణ జాతికే గర్వకారణమని ఈ మండలాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి అని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు చోల్లేటి పాండురంగాచారి ఆకవరం శ్రీనివాసచారి,కాంజోజు శ్రీనివాసాచారి, గంధమోజు దశరథ చారి,శ్రీరామోజు నరసింహచారి, మారోజు రాఘవాచారి,కాంజోజు పాండురంగ చారి,శుభకోటి శశి కృష్ణమాచారి,వెలకుర్తి నరసింహచారి, జానా చారి,శానగొండ పూర్ణ చారి,శానగొండ హేమంతు, మూసోజు నరేష్,చెన్నోజు శ్రీను,చెల్లేటి నరేష్చారి పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ద్వారానే నిందితులకు శిక్ష పడుతుంది-సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీను

**చేర్యాల,ఫిబ్రవరి 01 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండల ఆకునూర్ గ్రామంలోని ప్రజలకు సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల కలిగే ఉపయోగాల వల్ల జరుగుతున్న సైబర్ నేరాల, గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సీఐ ఎల్. శ్రీను, చేర్యాల ఎస్ఐ రామ్మోహన్ లు ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ గ్రామంలో పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొన్ని సీసీ కెమెరాలు పని చేయడం లేదని, రిపేర్ చేయడానికి మరియు కొత్త సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, ప్రముఖులు సహకరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని మరియు టెక్నాలజీ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని తెలిపినారు. సున్నితమైన ప్రాంతాల్లో మెగా సీసీ కెమెరాలు ఎంతో కీలకపాత్ర వహిస్తాయాన్ని, అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సీసీ కెమెరాలు బాగా ఉపయోగపడతాయని సీసీ కెమెరాల పుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపినారు. ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకునూర్ గ్రామ మాజీ సర్పంచ్ రేఖ మల్లేష్ యాదవ్, ఉప మాజీ సర్పంచ్ పద్మ బాలయ్య, ఎంపీటీసీలు సుంకరి శ్రీధర్ గౌడ్, టి సుధారాణి శ్రీశైలం,పిఏసి డైరెక్టర్ కొమ్ము రవి, మరియు నాయకులు, వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

